శ్రీః

శ్రీకులశేఖరాళ్వార్లకృతా

ముకుందమాలా

రామోరావిరచితా

మృణాళినీవ్యాఖ్యా

కారణికః

రావి మోహనరావు,

510, ప్లైడ్ బ్లాక్, ప్లాటినమ్ కౌంటీ, గోరంట్ల, గుంటూరు-522034

శ్రీః

శ్రీ కులశేఖరాళ్వార్లకృతా

ముకుందమాలా

రామోరావిరచితా

మృణాళినీవ్యాఖ్యా

ప్రథమముద్రణ : 24-05-2022

50th Wedding Anniversary Edition of
Ramora & R.Krishna Kumari

ప్రతులు : 200

పేజీలు : 164

వెల రూ. : అమూల్యము

©

Ravi Mohana Rao
510, Pride Block, Platinum County
Opp. Hosanna Mandir, Gorantla,
GUNTUR - 522034, Andhra Pradesh
Cell : 9440115411

D.T.P. by :-
L.Durga Prasad,
Sanjay Graphics,
CHIRALA.
Cell : **9573711454**

Printed at -
Mohan Publications
Rajahmundry.

శ్రీః

శ్రీకులశేఖరాళ్వార్లకృతా

ముకుందమాలా

శ్లో॥ శ్రీవల్లభేతి వరదేతి దయాపరేతి
భక్తప్రియేతి భవలుణ్ఠనకోవిదేతి ।
నాథేతి నాగశయనేతి జగన్నివాసే –
త్యాలాపనం ప్రతిపదం కురు మే ముకున్ద! ॥ **1**

శ్లో॥ జయతు జయతు దేవో దేవకీనన్దనోఽయం
జయతు జయతు కృష్ణో వృష్ణివంశప్రదీపః ।
జయతు జయతు మేఘశ్యామలః కోమలాఙ్గో
జయతు జయతు పృథ్వీభారనాశో ముకున్దః ॥ **2**

శ్లో॥ ముకున్ద! మూర్ధ్నా ప్రణిపత్య యాచే
భవన్తమేకాన్తమియన్తమర్థమ్ ।
'అవిస్మృతిస్త్వచ్చరణారవిన్దే
భవే భవే మేఽస్తు భవత్ప్రసాదాత్ ॥' ***3***

శ్లో॥ నాహం వన్దే తవ చరణయోర్ద్వన్ద్వమద్వన్ద్వహేతోః
కుమ్భీపాకం గురుమపి హరే! నారకం నాపనేతుమ్ ।
రమ్యా రామా మృదుతనులతా నన్దనే నాపి రన్తుం
భావే భావే హృదయభవనే భావయేయం భవన్తమ్ ॥ **4**

శ్లో॥ నాస్థా ధర్మే న వసునిచయే నైవ కామోపభోగే
యద్యద్భవ్యం భవతు భగవన్! పూర్వకర్మానురూపమ్ ।
ఏతత్ప్రార్థ్యం మమ బహుమతం జన్మజన్మాన్తరేఽపి
త్వత్పాదామ్భోరుహయుగగతా నిశ్చలా భక్తిరస్తు ॥ **5**

శ్లో॥ దివి వా భువి వా మమాస్తు వాసో
నరకే వా నరకాన్తక! ప్రకామమ్ ।
అవధీరిత-శారదారవిన్దౌ
చరణౌ తే మరణేఽపి చిన్తయామి ॥ **6**

శ్లో॥ కృష్ణ! త్వదీయపదపఙ్కజపఞ్జరాన్త -
మద్యైవ మే విశతు మానసరాజహంసః ।
ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః
కణ్ఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే ॥ **7**

శ్లో॥ చిన్తయామి హరిమేవ సన్తతం
మన్ద-మన్ద-హసితాననామ్బుజమ్ ।
నన్దగోప-తనయం పరాత్పరం
నారదాదిమునిబృన్దవన్దితమ్ ॥ **8**

శ్లో॥ కరచరణసరోజే కాన్తిమన్నేత్రమీనే
శ్రమముషి భుజవీచివ్యాకులేఽగాధమార్గే ।
హరిసరసి విగాహ్యాపీయ తేజోజలౌఘం
భవమరుపరిఖిన్నః ఖేదమద్య త్యజామి ॥ **9**

శ్లో॥ సరసిజనయనే సశఙ్ఖచక్రే
మురభిది మా విరమస్వ చిత్త! రన్తుమ్ ।
సుఖతరమపరం న జాతు జానే
హరిచరణస్మరణామృతేన తుల్యమ్ ॥ **10**

శ్లో॥ మా భీర్మన్దమనో విచిన్త్య బహుధా యామీశ్చిరం యాతనా
నామీ నః ప్రభవన్తి పాపరిపవస్స్వామీ నను శ్రీధరః ।
ఆలస్యం వ్యపనీయ భక్తిసులభం ధ్యాయస్వ నారాయణం
లోకస్య వ్యసనాపనోదనకరో దాసస్య కిన్న క్షమః ॥ **11**

శ్లో॥ భవజలధిగతానాం ద్వన్ద్వవాతాహతానాం
సుతదుహితృకలత్రత్రాణభారార్దితానామ్ ।
విషమవిషయతోయే మజ్జతామప్లవానాం
భవతు శరణమేకో విష్ణుపోతో నరాణామ్ ॥ **12**

శ్లో॥ భవజలధిమగాధం దుస్తరం నిస్తరేయం
కథమహమితి చేతో మా స్మ గాః కాతరత్వమ్ ।
సరసిజదృశి దేవే తావకీ భక్తిరేకా
నరకభిది నిషణ్ణా తారయిష్యత్యవశ్యమ్ ॥ **13**

శ్లో॥ తృష్ణాతోయే మదనపవనోద్ధూతమోహోర్మిమాలే
దారావర్తే తనయసహజగ్రాహసంఘాకులే చ ।
సంసారాఖ్యే మహతి జలధౌ మజ్జతాం నస్త్రిధామ –
న్పాదామ్భోజే వరద! భవతో భక్తినావం ప్రయచ్ఛ ॥ 14

శ్లో॥ మా ద్రాక్షం క్షీణపుణ్యాన్ క్షణమపి భవతో భక్తిహీనాన్ పదాబ్జే
మా శ్రౌషం శ్రావ్యబన్ధం తవచరితమపాస్యాన్యదాఖ్యానజాతమ్ ।
మా స్మార్షం మాధవ! త్వామపి భువనపతే! చేతసాఽపహ్నువానాన్
మా భూవం త్వత్సపర్యావ్యతికరరహితో జన్మజన్మాన్తరేఽపి ॥ 15

శ్లో॥ జిహ్వే! కీర్తయ కేశవం మురరిపుం చేతో భజ శ్రీధరం
పాణిద్వన్ద్వ! సమర్చయాచ్యుతకథాశ్రోత్రద్వయ! త్వం శృణు।
కృష్ణం లోకయ లోచనద్వయ! హరేర్గచ్ఛాఙ్ఘ్రియుగ్మాలయం
జిఘ్ర ఘ్రాణ! ముకున్ద-పాద-తులసీం మూర్ధన్నమాధోక్షజమ్॥ 16

శ్లో॥ హే లోకాశ్శృణుత ప్రసూతిమరణవ్యాధేశ్చికిత్సామిమాం
యోగజ్ఞాస్సముదాహరన్తి మునయో యాం యాజ్ఞవల్క్యాదయః।
అన్తర్జ్యోతిరమేయమేకమమృతం కృష్ణాఖ్యమాపీయతాం
తత్పీతం పరమౌషధం వితనుతే నిర్వాణమాత్యన్తికమ్ ॥ 17

శ్లో॥ హే మర్త్యాః! పరమం హితం శృణుత వో వక్ష్యామి సంక్షేపతః
సంసారార్ణవమాపదూర్మిబహులం సమ్యక్ప్రవిశ్య స్థితాః ।
నానాజ్ఞానమపాస్య చేతసి నమో నారాయణాయేత్యముం
మన్త్రం సప్రణవం ప్రణామసహితం ప్రావర్తయధ్వం ముహుః ॥ 18

శ్లో॥ పృథ్వీ రేణురణుః, పయాంసి కణికాః, ఫల్గుః స్ఫులిఙ్గో లఘు-
స్తేజో, నిశ్శ్వసనం మరుత్తనుతరం, రన్ధ్రం సుసూక్ష్మం నభః ।
క్షుద్రా రుద్రపితామహప్రభృతయః కీటాస్సమస్తాస్సురా(ఃఽ)
దృష్టే యత్ర స తావకో విజయతే భూమాఽవధూతావధిః ॥ 19

శ్లో॥ బద్ధేనాఞ్జలినా నతేన శిరసా గాత్రైస్సరోమోద్గమైః
కణ్ఠేన స్వరగద్గదేన నయనేనోద్గీర్ణబాష్పామ్బునా ।
నిత్యం త్వచ్చరణారవిన్దయుగలధ్యానామృతాస్వాదినా –
మస్మాకం సరసీరుహాక్ష! సతతం సమ్పద్యతాం జీవితమ్ ॥ 20

శ్లో॥ హే గోపాలక! హే కృపాజలనిధే! హే సింధుకన్యాపతే!
హే కంసాన్తక! హే గజేన్ద్రకరుణాపారీణ! హే మాధవ! ।
హే రామానుజ! హే జగత్త్రయగురో! హే పుణ్డరీకాక్ష! మాం
హే గోపీజననాథ! పాలయ పరం జానామి న త్వాం వినా ॥ **21**

శ్లో॥ భక్తాపాయభుజఙ్గగారుడమణిస్త్రైలోక్యరక్షామణి –
ర్గోపీలోచనచాతకామ్బుదమణిస్స్నేన్దర్యముద్రామణిః ।
యః కాన్తామణిరుక్మిణీఘనకుచద్వన్ద్వైకభూషామణిః
శ్రేయో దేవశిఖామణిర్దిశతు నో గోపాలచూడామణిః ॥ **22**

శ్లో॥ శత్రుచ్ఛేదైకమన్త్రం సకలముషనిషద్వాక్యసంపూజ్యమన్త్రం
సంసారోత్తారమన్త్రం సముపచితతమస్సంఘనిర్యాణమన్త్రమ్ ।
సర్వైశ్వర్యైకమన్త్రం వ్యసనభుజగసందష్టసన్త్రాణమన్త్రం,
జిహ్వే శ్రీకృష్ణమంత్రం జప జప సతతం జన్మసాఫల్యమన్త్రమ్। **23**

శ్లో॥ వ్యామోహప్రశమౌషధం మునిమనోవృత్తిప్రవృత్త్యౌషధం
దైత్యేంద్రార్తికరౌషధం త్రిభువనీసఞ్జీవనైకౌషధమ్ ।
భక్తాత్యన్తహితౌషధం భవభయప్రధ్వంసనైకౌషధం
శ్రేయఃప్రాప్తికరౌషధం పిబ మనః! శ్రీకృష్ణదివ్యౌషధమ్ ॥ **24**

శ్లో॥ ఆమ్నాయాభ్యసనాన్యరణ్యరుదితం వేదవ్రతాన్యన్వహం
మేదశ్చేదఫలాని పూర్తవిధయస్సర్వే హుతం భస్మని ।
తీర్థానామవగాహనాని చ గజస్నానం వినా యత్పద–
ద్వన్ద్వామ్భోరుహసంస్మృతిం విజయతే దేవస్స నారాయణః ॥ **25**

శ్లో॥ శ్రీమన్నామ ప్రోచ్య నారాయణాఖ్యం
కే న ప్రాపుర్వాఞ్ఛితం పాపినోఽపి ।
హా! నః పూర్వం వాక్ప్రవృత్తా న తస్మిం –
స్తేన ప్రాప్తం గర్భవాసాదిదుఃఖమ్ ॥ **26**

శ్లో॥ మజ్జన్మనః ఫలమిదం మధుకైటభారే!
మత్ప్రార్థనీయమదనుగ్రహ ఏష ఏవ ।
త్వద్భృత్యభృత్యపరిచారకభృత్యభృత్య –
భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోకనాథ! ॥ **27**

శ్లో॥ నాథే నః పురుషోత్తమే త్రిజగతామేకాధిపే చేతసా
సేవ్యే స్వస్య పదస్య దాతరి సురే నారాయణే తిష్ఠతి ।
యం కఞ్చిత్పురుషాధమం కతిపయగ్రామేశమల్పార్థదం
సేవాయై మృగయామహే నరమహో! మూఢా వరాకా వయమ్ ॥ **28**

శ్లో॥ మదన! పరిహర స్థితిం మదీయే
మనసి ముకున్దపదారవిన్దధామ్ని ।
హరనయనకృశానునా కృశోఽసి
స్మరసి న చక్రపరాక్రమం మురారేః ॥ **29**

శ్లో॥ తత్త్వం బ్రువాణాని పరం పరస్మా- (11) ఇంద్రవజ్రా
స్మధు క్షరన్తీవ సతాం ఫలాని । (11) ఉపేంద్రవజ్రా
ప్రావర్తయ ప్రాఞ్జలిరస్మి జిహ్వే! (11) ఇంద్రవజ్రా
నామాని నారాయణగోచరాణి ॥ (11) ఇంద్రవజ్రా **30**

శ్లో॥ ఇదం శరీరం పరిణామపేశలం
పతత్యవశ్యం శ్లథసన్ధిజర్జరమ్ ।
కిమౌషధైః క్లిశ్యసి మూఢ! దుర్మతే!
నిరామయం కృష్ణరసాయనం పిబ ॥ **31**

శ్లో॥ దారా వారాకరవరసుతా తే తనూజో విరిఞ్చిః
స్తోతా వేదస్తవ సురగణో భృత్యవర్గః ప్రసాదః ।
ముక్తిర్మాయా జగదవికలం తావకీ దేవకీ తే
మాతా మిత్రం బలరిపుసుతస్త్వయ్యతోఽన్యన్న జానే ॥ **32**

శ్లో॥ కృష్ణో రక్షతు నో జగత్త్రయగురుః కృష్ణం నమస్యామ్యహం
కృష్ణేనామరశత్రవో వినిహతాః కృష్ణాయ తస్మై నమః ।
కృష్ణాదేవ సముత్థితం జగదిదం కృష్ణస్య దాసోఽస్మ్యహం
కృష్ణే తిష్ఠతి సర్వమేతదఖిలం హే కృష్ణ! రక్షస్వ మామ్ ॥ **33**

శ్లో॥ తత్త్వం ప్రసీద భగవన్గురు మయ్యనాథే
విష్ణో! కృపాం పరమకారుణికః కిల త్వమ్ ।
సంసారసాగరనిమగ్నమనన్త! దీన-
ముద్ధర్తుమర్హసి హరే! పురుషోత్తమోఽసి ॥ **34**

శ్లో॥ నమామి నారాయణపాదపఙ్కజం
కరోమి నారాయణపూజనం సదా ।
వదామి నారాయణనామ నిర్మలం
స్మరామి నారాయణతత్త్వమవ్యయమ్ ॥ **35**

శ్లో॥ శ్రీనాథ! నారాయణ! వాసుదేవ!
శ్రీకృష్ణ! భక్తప్రియ! చక్రపాణే! ।
శ్రీ పద్మనాభాచ్యుత! కైటభారే!
శ్రీరామ! పద్మాక్ష! హరే! మురారే! ॥ **36**

శ్లో॥ అనన్త! వైకుణ్ఠ! ముకున్ద! కృష్ణ!
గోవిన్ద! దామోదర! మాధవేతి ।
వక్తుం సమర్థోఽపి న వక్తి కశ్చి-
దహో! జనానాం వ్యసనాభిముఖ్యమ్ ॥ **37**

శ్లో॥ ధ్యాయన్తి యే విష్ణుమనన్తమవ్యయం
హృత్పద్మమధ్యే సతతం వ్యవస్థితమ్ ।
సమాహితానాం సతతాభయప్రదం
తే యాన్తి సిద్ధిం పరమాఞ్చ వైష్ణవీమ్ ॥ **38**

శ్లో॥ క్షీరసాగరతరఙ్గశీకరా-
సారతారకితచారుమూర్తయే ।
భోగిభోగశయనీయశాయినే
మాధవాయ మధువిద్విషే నమః ॥ **39**

శ్లో॥ యస్య ప్రియౌ శ్రుతిధరౌ కవిలోకవీరౌ
మిత్రే ద్విజన్మవరపద్మశరావభూతామ్ ।
తేనామ్బుజాక్షచరణామ్బుజషట్పదేన
రాజ్ఞా కృతా కృతిరియం కులశేఖరేణ ॥ **40**

సమతా

కేశవార్జునయోర్మధ్యే
సంభాషణం యథాఽచలత్ ।
తథైవ భగవద్భక్త -
కులశేఖరయోరపి ॥

"శ్రీ కులశేఖరాళ్వార్ల 'ముకుందమాలా' భక్తిమార్గంలో ముక్తికి సోపానంగా సాహిత్యానందబృందావనంలో సుగంధాలను వెదజల్లుతూ నిరతము భక్తహృదయాలను రంజింపజేస్తుందనుటలో అతిశయోక్తి కానరాదు.

సహకరించిన 1) డా॥ ఈ.అ.శింగరాచార్యులు గార్కి
2) డా॥ సూరం శ్రీనివాసులు గార్కి
3) సుఖవాసి మల్లికార్జునశాస్త్రి గార్కి
4) డా॥ వుయ్యూరు లక్ష్మీనరసింహారావు గార్కి
5) డా॥ ముళ్ళపూడి విశ్వనాథశాస్త్రి గార్కి
6) దేశం పాపిరెడ్డి గార్కి

కృతజ్ఞతాంజలులు

విష్ణుపాదసేవనం శ్రీవల్లభేఽహమ్

- రామోరా

శ్లో॥ ఘుష్యతే యస్య నగరే రజ్జయాత్రా దినే దినే ।
తమహం శిరసా వన్దే రాజానం కులశేఖరమ్ ॥

– రామోరా

శ్రీ కులశేఖరాళ్వార్లు

శ్రీః

శ్రీకులశేఖరాళ్వార్లకృతా

ముకుందమాలా

రామోరా విరచితా

మృణాళినీవ్యాఖ్యా

1

అవతారిక : ఈ శ్లోకమున శరణాగతి – పరమపదప్రాప్తిని ప్రసాదించుట చెప్పబడుచున్నది.

శ్లో॥ శ్రీవల్లభేతి వరదేతి దయాపరేతి
భక్తప్రియేతి భవలుణ్ఠనకోవిదేతి ।
నాథేతి నాగశయనేతి జగన్నివాసే –
త్యాలాపనం ప్రతిపదం కురు మే ముకున్ద! ॥ 1

పదవిభాగము :

శ్రీవల్లభ! + ఇతి, (శ్రీవత్+లభే+అతి), వరద! + ఇతి, దయాపర + ఇతి,
భక్తప్రియ! + ఇతి, భవలుంఠనకోవిద! + ఇతి ।
నాథ! + ఇతి, నాగశయన! + ఇతి, జగత్ + నివాస! + –
ఇతి + ఆలాపనమ్, ప్రతి–పదమ్, కురు, మే, ముకున్ద! ॥

అన్వయక్రమము : ముకుంద! శ్రీవల్లభ! ఇతి వరద! ఇతి దయాపర! ఇతి భక్తప్రియ! ఇతి భవలుంఠనకోవిద! ఇతి నాథ! ఇతి నాగశయన! ఇతి జగత్ + నివాస! ఇతి ఆలాపనం మే ప్రతిపదం కురు.

ప్రతిపదార్థము :

(హే) ముకున్ద! = ఓ పరమపురుషార్థప్రదాతా!
(హే) శ్రీవల్లభ! + ఇతి = లక్ష్మీదేవికి పతియైన ఓ స్వామీ! అని,

(శ్రీవత్ + లభే+అతి = 'అవశ్యం నిరంజనత్వం పొందుదును')
(హే) వర-ద! + ఇతి = కోరిన వరములను ప్రసాదించువాడా! అని,
(హే) భక్త-ప్రియ! + ఇతి = భక్తులకు ప్రియమైనవాడా! అని,
(హే) భవ-లుంఠన-కోవిద! + ఇతి = చావుపుట్టుకలను తెగగొట్టుట యందు ప్రావీణ్యము గలవాడా! అని,
నాథ! + ఇతి = నాథుడవని,
నాగశయన! + ఇతి = ఆదిశేషుడు పాన్పుగ గలవాడా! అని,
జగన్నివాస! + ఇతి = లోకములకు ఆశ్రయమైనవాడా! అని,
ఆలాపనమ్ = అన్యోన్యము సంభాషించుటను,
మే = నాకు,
ప్రతిపదమ్ = పదే పదే,
కురు = కలుగజేయుము.

తాత్పర్యము : ఓ పరమపురుషార్థప్రదాతా! శ్రీవల్లభుడని, వరప్రదాయవని, దయాపరుడవని, భక్తప్రియుడవని, చావుపుట్టుకలను బోగొట్టుటయందు ప్రావీణ్యుడవని, నాథుడవని, శేషశయనుడవని, లోకముల కాశ్రయమైనవాడవని, నిరతము అన్యోన్యము సంభాషించుటను నాకు కలుగజేయుము.

పాఠాంతరాలు : 1. ఆలాపనమ్ – ఆలాపినమ్, 2. ప్రతిపదమ్ – ప్రతిదినమ్, 3. మే – మామ్

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. శ్రీవల్లభ! – (హే) **శ్రీవల్లభ!** – (హే) శ్రీవల్లభౌ – (హే) శ్రీవల్లభాఃl, శ్రీవల్లభశబ్దఃl, అకారాన్తపుంలిఙ్గఃl, సంబోధనప్రథమావిభక్తి – ఏకవచనము; 2. వరద! – (హే) **వరద!** – (హే) వరదౌ! – (హే) వరదాఃl, వరదశబ్దఃl, అ.పుం., సం.ప్ర.ఏ; 3. దయాపర! – (హే) **దయాపర!** – (హే) దయాపరౌ! – (హే) దయాపరాఃl, దయాపరశబ్దఃl, అ.పుం., సం.ప్ర.ఏ; 4. భక్తప్రియ! – (హే) **భక్తప్రియ!** – (హే) భక్తప్రియౌ! – (హే) భక్తప్రియాఃl, భక్తప్రియశబ్దఃl, అ.పుం., సం.ప్ర.ఏ; 5. భవ... కోవిద! – (హే) **కోవిద!** – (హే) ...కోవిదౌ! – (హే) ...కోవిదాఃl, ...కోవిదశబ్దఃl, అ.పుం., సం.ప్ర.ఏ; 6. నాథ! – (హే) **నాథ!** – (హే) నాథౌ! – (హే) నాథాఃl, నాథశబ్దఃl, అ.పుం., సం.ప్ర.ఏ; 7. నాగశయన! – (హే) **నాగశయన!** – (హే) నాగశయనౌ! – (హే) నాగశయనాఃl,

నాగశయనశబ్దః, అ.పుం., సం.ప్ర.ఏ; 8. జగన్నివాస! – (హే) **జగన్నివాస!** – (హే) జగన్నివాసౌ! – (హే) జగన్నివాసాః!, జగన్నివాసశబ్దః, అ.పుం., సం.ప్ర.ఏ; 9. ఇతి – అవ్యయము, 10. ఆలాపనమ్ – **ఆలాపనమ్** – ఆలాపే – ఆలాపనాని, ఆలాపనశబ్దః, అ.నపుం., ద్వి.ఏ; 11. మే – మమ, **మే** – ఆవయోః, నౌ – అస్మాకమ్, నః; దకారాన్తః, పుంలిఙ్గోఽస్మచ్ఛబ్దః, ష.ఏ; 12. ప్రతిపదమ్ – అవ్యయము; 13. ముకున్ద! – **(హే) ముకున్ద!** – (హే) ముకున్దౌ! – (హే) ముకున్దాః!, ముకుందశబ్దః, అ.పుం., సం.ప్ర.ఏ; 14. కురు – 'డుకృఞ్' కరణే, సకర్మకమ్, అనిట్, ఉభయపదీ, (పరస్మైపదీ), తనాది, లోట్, మ.ఏ;

క్రియాదర్శము : కురు – లోట్ – మధ్యమపురుషైకవచనం.

కరోతు / కురుతాత్	కురుతామ్	కుర్వన్తు
కురు / కురుతాత్	కురుతమ్	కురుత
కరవాణి	కరవావ	కరవామ

ఛందస్సు : 1. శక్వరీ, 2. **వసంతతిలకా** (ఉద్ధర్షిణీ, సింహోన్నతా)

లక్షణము : ఉక్తా వసంతతిలకా తభజా జగౌ గః.

శ్లోకపాదము / గణవిభజన – 14 అక్షరాలు (8, 6)

శ్రీ	వ	ల్ల	భే	తి	వ	ర	దే	తి	ద	యా	ప	రే	తి
U	U	I	U	I	I	I	U	I	I	U	I	U	I
		త		భ		జ		జ		గ	ల		

పాదాంతలఘువు గురువుగా భావింతురు.

పదాదర్శము :

1. వందే సంస్కృతమాతరమ్

శ్లో॥ దైవాధీనం జగత్సర్వం మన్త్రాధీనం తు దైవతమ్ ।
తన్మన్త్రం సంస్కృతాధీనం సంస్కృతం శిక్షకాధీనమ్ ॥

'తస్మాత్ ఉత్తమశిక్షకో భవ।'

2. 'నమామ్యహం రాజానం ఆళ్వారశ్రేష్ఠం శ్రీకులశేఖరమ్'

'ముకుందమాలా' గ్రంథకర్తయగు శ్రీకులశేఖరాళ్వార్లను, నాచేత చేయబడుతున్న 'మృణాళినీ' నామ వ్యాఖ్యాన ప్రారంభమున తనను తాను భగవంతునియొక్క దాసులకు దాసానుదాసుడనని పేర్కొనిన 'శ్రీకులశేఖరాళ్వార్లను, ప్రప్రథమముగ వారి శుభాశీస్సులకై మనోవాక్కాయములచే శిరసా నమస్కరించుచున్నాను.

శ్లో॥ కుంభే పునర్వసౌ జాతం కేరళే చోళపట్టణే ।
కౌస్తుభాంశం ధరాధీశం **కులశేఖరమాశ్రయే** ॥

కేరళప్రాంత చోళపట్టణమునందు కుంభ (మాఘ) మాసమున పునర్వసు నక్షత్రమున కౌస్తుభాంశమున, ధరాధీశునిగ జనించిన శ్రీ కులశేఖరులను ఆశ్రయించుచున్నాను.

శ్లో॥ కౌస్తుభాఖ్యమభూద్రత్నం పద్మరాగో మహోదధేః ।
తస్మిన్ హరిః స్పృహాం చక్రే వక్షోఽలఙ్కరణే మణౌ ॥
ఇతి భాగవతే 8/8/5

శ్లో॥ కౌస్తుభస్తు మహాతేజాః కోటిసూర్యసమప్రభః ।
ఇదం కియుత వక్తవ్యం ప్రదీపాద్దీప్తిమానితి ॥
ఇతి భాగవతామృతమ్

ఈ **'మృణాళినీ'** వ్యాఖ్యాన ప్రారంభము సరిగా శ్రీకులశేఖరులు జనించిన కుంభమాసమున, పునర్వసు నక్షత్రమునకు తుల్యమైన 13-02-2022న, గం. 9. 02లకు ఉదయకాలమున ప్రారంభింపబడుట అనుకోకుండా, యాదృచ్ఛికంగా జరుగుట వారి అనుగ్రహముతో జరిగినదని తలంతును.

3. 'భగవన్నామస్మరణయే' పరమపదసోపానప్రాప్తికి మార్గమని, ప్రధానధ్యేయముగా సాగిన 'ముకుందమాలా' స్తోత్రము, స్తోత్రవాఙ్మయమునే కాక, జీవాజీవసముదాయమున అణువణువునా పూర్ణముగా నిండియున్నదని రూఢిగా చెప్పబడుచున్నది.

వ్యాఖ్యాన ప్రారంభమున 'శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రమ్'నకు శ్రీశంకర భగవత్పాదులవారందించిన విషయమిట ఉటంకింపబడుచున్నది.

"విష్ణ్వాది శబ్దానాం పునరుక్తానామపి వృత్తిభేదేనార్థభేదాన్న పౌనరుక్త్యమ్ శ్రీపతిర్మాధవ ఇత్యాదీనాం వృత్త్యైకత్వేఽపి శబ్దభేదాన్న పౌనరుక్త్యమ్. అర్థైకత్వేఽపి న

పౌనరుక్త్యం దోషాయ నామ్నాం సహస్రస్య కిమేకం దైవతమ్' ఇతి పృష్టేరేక-దేవతావిషయత్వాత్.

యత్ర పుంలిఙ్గశబ్దప్రయోగస్తత్ర విష్ణుర్విశేష్యః, యత్ర స్త్రీలింగశబ్దస్తత్ర దేవతా విశేష్యతే, యత్ర నపుంసకలిఙ్గస్తత్ర బ్రహ్మేతి విశేష్యతే.

విష్ణ్వాదిశబ్దములు పునరుక్తములైయున్నను వృత్తిభేదమూలకమైన అర్థభేదము చేత పునరుక్తి కానేరదు. శ్రీపతి, మాధవ - ఇత్యాది శబ్దములు అర్థభేదము లేనివైనను శబ్దభేదమునుబట్టి పునరుక్తి కానేరదు. ఏకార్థమూలకపునరుక్తి దోషావహము కాదు. ఏకదైవత ప్రశ్నపై చెప్పబడిన నామసహస్రము ఏకదేవత విషయమై యుండుటవలన పునరుక్తి దోషము లేదు.

ఇట పుంలిఙ్గశబ్దప్రయోగమున్న స్థలమున విష్ణువు విశేష్యము, స్త్రీలింగశబ్దము ప్రయుక్తమయినపుడు దేవత విశేష్యము, నపుంసక లింగశబ్దము ప్రయుక్తమయినప్పుడు బ్రహ్మ విశేష్యము అని గ్రహింపవలెను.

4. అ) గ్రంథారంభమున చెప్పబడిన ప్రథమశ్లోకాదియైన శ్రీవల్లభేతి పదమును శ్రీవత్, లభే, అతి అను పదవిభాగముచే, శ్రీవత్ - అనే అవ్యయముచే ప్రారంభింపబడినదని, అది అవ్యయస్థానమును, పరమపురుషార్థమును ప్రసాదించునదై గ్రంథవస్తువును తేటతెల్లము చేయుచున్నది. ప్రథమశ్లోకాంతపదమైన ముకుం-ద అనుదానియందు ముకుం అనే అవ్యయముచే పూర్తిగావింపబడుటచే, గ్రంథ అధ్యయన-అధ్యాపన-ఆచరణలతో అవశ్యం 'పరమపదప్రాప్తి' పొందుట చెప్పబడినట్లైనదని భావింపదగును. 'అహమ్' అధ్యాహారమిట చేయదగును. (శ్రీవత్ - తేన తుల్యం క్రియా చేత్)

4. ఆ) శ్లో॥ 'ఆదిగురుః సౌఖ్యదాయీ' - అంటుంది 'చమత్కారచంద్రికా' 1-35

4. ఇ) శ్రీం = శ్ + ర్ + ఈ + మ్

అక్షరసమామ్నాయమున ఏదేని అక్షరము నాదబిందుయుతమైన అద్దానిని బీజ లేదా మంత్ర అక్షరమగునని తెలియదగును. నాద-బిందు పదముల వివృతికై 'పరివస్యారహస్యము' చూడుడు.

1. శ్లో॥ శకారశ్చ మహేశాని! వృషఘ్నుః కథితో వకః । - మంత్రాభిధానమ్

శ్లో॥ **శ**ః సవ్యం కామరూపీ చ కామరూపో మహామతిః ।
సౌఖ్యనామా కుమారోఽస్తి శ్రీకణ్ఠో వృషకేతనః ॥ 153

శ్లో॥ వృషఘ్నుః శయనం శాన్తః సుభగా విస్ఫులింగినీ ।
మృత్యుదేవో మహాలక్ష్మీర్మహేంద్రః కులకౌలినీ ॥ 154

శ్లో॥ బాహుర్హంసో వియద్వక్త్రం హృదనంగాంకుశః ఖలః ।
వామోరుః పుండరీకాత్మా కాన్తిః **కల్యాణవాచకః** ॥ 155
– ప్రకారాన్తరమంత్రాభిధానమ్

---

2. శ్లో॥ **రో**ఽసుః పంచకసీశోఽగ్నిరంకుశం పరిసర్పిణీ। – మంత్రాభిధానమ్

శ్లో॥ రోరక్తః క్రోధినీ రేఫః పావకస్తైజసో మతః ।
ప్రకాశో దర్శనో దీపో రక్తః కృష్ణః పరం బలీ ॥ 144

శ్లో॥ భుజంగేశో మతిః సూర్యో ధాతురక్తః ప్రకాశకః ।
వ్యాపకో రేవతీ దామ క్రౌంచాంశో వహ్నిమండలమ్ ॥ 145

శ్లో॥ ఉగ్రరేఖా స్థూలదణ్డో వేదకణ్డకలా పురా ।
ప్రకృతిః సుగతో బ్రహ్మశబ్దస్తద్గాయకో ధనమ్ ॥ 146
– ప్రకారాన్తరమంత్రాభిధానమ్

---

3. శ్లో॥ **ఈ** గోవిందస్త్రిమూర్తిః స్యాద్ వామాక్షి కమలా కలా ।
మాయా లక్ష్మీ రతిః శాన్తిర్వైష్ణవీ బిందుమాలినీ ॥
– మంత్రాభిధానమ్

శ్లో॥ **ఈ** స్త్రిమూర్తిర్మహామాయా లోలాక్షీ వామలోచనమ్ ।
గోవిందః శేఖరః పుష్టిః సుభద్రా రత్నసంజ్ఞకః ॥ 14

శ్లో॥ విష్ణుర్లక్ష్మీః ప్రహాసశ్చ వాగ్విశుద్ధః పరాపరః ।
కాలోత్తరీయో భేరుండా రతిశ్చ పౌణ్డ్రవర్ధనః ॥ 15

శ్లో॥ శివోత్తమః శివా తుష్టిశ్చతుర్థీ బిందుమాలినీ ।
వైష్ణవీ బైందవీ జిహ్వా కామకలా సనాదకా ॥ 16
– ప్రకారాన్తరమంత్రాభిధానమ్

---

4. నాద–బిందువులకై – **వరివస్యారహస్యము** చూడదగును.

5. శ్లో॥ మహాలక్ష్మ్యర్థకః **శః** స్యాద్ ధనార్థో **రేఫ** ఉచ్యతే ।
ఈస్తుష్ట్యర్థో పరో నాదో బిందుర్దుఃఖహరార్థకః ॥
లక్ష్మీదేవ్యా బీజమేతత్తేన దేవీం ప్రపూజయేత్ । – **వరదాతంత్రే**

6. శ్లో॥ అక్షస్రక్పరశూ గదేషు కులిశం పద్మం ధనుష్కుండికాం
దండం శక్తిమసిం చ చర్మ జలజం ఘంటాం సురాభాజనీమ్ ।
శూలం పాశసుదర్శనే చ దధతీం హస్తైః ప్రసన్నాననాం
సేవే సైరిభమర్దినీమిహ **మహాలక్ష్మీం** సరోజస్థితామ్ ॥
– శ్రీదుర్గాసప్తశతీ – 2అ–1.

5. **'శ్రీం'** బీజాక్షరమును వివరించిన పిమ్మట మంత్ర – తంత్ర – యంత్ర పదములు వివరింపబడుచున్నవి. 'అధ్యయనం – అధ్యాపనం – అనుష్ఠానాలతో ఆనందడోలికల్లో పరిపూర్ణంగా ఓలలాడుతూ జీవనాన్ని సాగించిన 'ఆర్థర్ ఎవలాన్' మహాశయునకు 'మనసా, వాచా, కర్మణా' నమస్కరిస్తూ పై పదముల వివరణ చెప్పబడుతున్నది.

మంత్రము – తంత్రము – యంత్రము

మంత్రము : 'మననాత్ త్రాయతే ఇతి మంత్రః'. మనస్సునందు నిరంతరము పురశ్చరణ చేయుటవలన ఏది మనకు రక్షణ కల్పించుచున్నదో అదియే మంత్రము. త్రాణమన రక్షణ కల్పించుట, మనన మన మనస్సునందు పురశ్చరణ చేయుట.

మంత్రమునకు (1) హృదయ, (2) కవచ, (3) మాలా, (4) పంజర, (5) అష్టోత్తర, (6) సహస్రనామ, స్తోత్రములు అనబడు బాహ్యమైన షడంగములున్నూ, ఋషి, ఛందో, దేవతా, బీజ, శక్తి, కీలము లనబడు అంతరమైన షడంగములుండును.

మంత్రమందున్న అక్షరముల సంఖ్యనుబట్టి వాటికి వివిధములైన పేర్లను నిత్యాతంత్రము – ఇవ్విధముగ పేర్కొన్నది.

ఏకాక్షరాః పిండకాః కర్తోర్యో ద్వ్యక్షరా మతాః
వర్ణత్రయం సమారభ్య నవార్ణావధి బీజకాః ।
తతో దశార్ణమారభ్య యావద్వింశతి మంత్రకాః
తత్ర ఊర్ధ్వగతాః మాలాః తాసు భేదేన విద్యతే ॥

ఏకాక్షరమంత్రములు – **పిండకములు**
రెండక్షరములు కలవి – **కర్తరులు,**
మూడు మొదలు – తొమ్మిది అక్షరములు కలవి – బీజకములు
పది మొదలు – ఇరువది అక్షరములు కలవి – మంత్రములు
ఆపైసంఖ్యలో అక్షరములు కలవి – మాలలు

శ్లో॥ ప్రవిశ్య విధివద్దీక్షామభిషేకావసానికామ్ ।
శ్రుత్వా తంత్రం గురోర్లబ్ధం సాధయేదీప్సితం మనుమ్ ।
– శ్రీమదగ్నిపురాణమ్ /293/16.

మరిన్ని విషయములకై శాక్తానందతరంగిణి, మంత్రమహోదధి, వరివస్యారహస్యము, మొదలగు గ్రంథములు అధ్యయనము చేయదగును.

తంత్రము : యంత్రమును పూజించు విధానమును తెలియజేయు తంత్రమను పదము 'తన్' ధాతువునుండి ఉద్భవించినది. 'తన్' అనగా విస్తరించుట అని అర్థము. విశ్వశక్తి మానవునిలోని సర్వావయవములలో విస్తరించు విధమే తంత్రము. ఎక్కడ జ్ఞానము విస్తరింపబడి ప్రవచింపబడుతుందో, ఏది రక్షిస్తుందో అది తంత్రము. తంత్రమునకు 1. విజ్ఞానము, 2. యోగము, 3. క్రియ, 4. చర్య – అను నాలుగు అంగములుండును.

జ్ఞాన మన వేదాంతపరమైన సిద్ధాన్తము

యోగ మన ధ్యానమును కొనసాగించుటకు ఉపకరించు బోధన.

క్రియ యన తన సాధనను కొనసాగించుటకు ఉపయోగపడు శిక్షణ.

చర్య యన సాధకుడు అనుసరించవలసిన ప్రవర్తనానియమావళి.

తంత్రద్వారాలు తెరిస్తే వర్ణవిద్వేషాలే ఉండవు. **వేదాన్తగ్రంథాలు** ముక్తిని గుఱించి ప్రవచిస్తే, **తంత్రశాస్త్రగ్రంథాలు** ముక్తితోబాటు భుక్తిని కూడా ప్రవచిస్తాయి.

తంత్రశాస్త్రగ్రంథాలలో పేర్కొనబడిన 'పంచమకారా'ల వాచ్యార్థాన్ని గ్రహించకుండా మహానిర్వాణతంత్రంలో తెలిపినవిధంగా సమన్వయించుకుంటే అది సమయాచారమే అవుతుంది.

'మద్యం మాంసం తథా మత్స్యం ముద్రా మైథునమేవ చ ।
శక్తిపూజా విధానాద్యైః పంచతత్త్వప్రకీర్తితః ॥'

యంత్రము : బీజాక్షరయుతమైన రేఖాచిత్రమునకే 'యంత్ర'మని నామము.

మంత్రమునకు – తంత్రమునకు – యంత్రమునకు అభేదమని శాస్త్రవచనము.

6. శ్రీరామకర్ణామృతము – తృతీయాశ్వాసమునగల 108వ శ్లోకమును తనివితీరా ఆస్వాదింతురుగాక. ప్రతిబింబముగా కానుపించును.

శ్లో॥ శ్రీరామచంద్రేతి దయాపరేతి
భక్తప్రియేతి భవబంధనమోచనేతి ।
నాథేతి నాగశయనేతి సదా స్తువంతం
మాం పాహి భీతమనిశం కృపణం కృపాళో! ॥

ఓ శ్రీరామచంద్ర! అని, ఓ దయాసక్తుడా! అని, ఓ భక్తప్రియుడా! అని, సంసారబంధము విడిపించువాడా! అని, నాథ! అని, శేషశయనుడా! అని నిరతము స్తుతించునట్టి, భీతుడైనట్టి, దీనుడనైన నన్ను ఓ పరమదయాస్వరూపుడా! రక్షింపుము అస్తు.

7. 'శ్రేయస్కరీ' స్తోత్రమునందు గల ఈ శ్లోకమును కూడా తృప్తితీర ఆస్వాదింతురుగాక.

శ్లో॥ శ్రేయస్కరీతి వరదేతి దయాపరేతి
వేదోదరేతి విధి-శంకర-పూజితేతి ।
వాణీతి శమ్బురమణీతి చ తారిణీతి
శ్రీదేశికేంద్రకరుణేతి గృణామి నిత్యమ్ ॥ 5

8. **'ఇతి'** – "ఇతి హేతుప్రకారస్వరూపసమాప్తివివక్షానియమశబ్దప్రాదుర్భావైవమర్థేషు॥

"హేతౌ, ప్రకారే, స్వరూపే, సమాప్తే, ఏవమర్థే, ప్రకర్షే, వ్యవస్థాయామ్, ప్రకృతౌ,

సముచ్చయే, ఆద్యర్థే, నిదర్శనే, అవధారణే, ప్రత్యక్షే, మానే, ప్రకాశే" మరిన్ని వివరములకు 'అవ్యయకోశము (195) చూడగలరు.

2

అవతారిక : ఈ శ్లోకమున ముకుందుడు – 'సర్వోత్కర్షతో విరాజిల్లుగాక' అని ఘోషింపబడుచున్నాడు.

శ్లో॥ జయతు జయతు దేవో దేవకీనన్దనోఽయం
జయతు జయతు కృష్ణో వృష్ణివంశప్రదీపః ।
జయతు జయతు మేఘుశ్యామలః కోమలాఙ్గో
జయతు జయతు పృథ్వీభారనాశో ముకున్దః ॥ 2

పదవిభాగము :

జయతు, జయతు, దేవః, దేవకీనందనః, అయమ్,
జయతు, జయతు, కృష్ణః, వృష్ణివంశప్రదీపః ।
జయతు, జయతు, మేఘుశ్యామలః, కోమలాంగః,
జయతు, జయతు, పృథ్వీభారనాశః, ముకుందః ॥

అన్వయక్రమము : దేవకీనందనః అయమ్ దేవః జయతు జయతు, వృష్ణవంశప్రదీపః కృష్ణ జయతు జయతు, మేఘుశ్యామలః కోమలాంగః జయతు జయతు, పృథ్వీ–భార–నాశః ముకుందః జయతు జయతు.

ప్రతిపదార్థము :

దేవకీనందనః = దేవకీదేవియొక్క పుత్రుడగు,
అయమ్ = ఈ
దేవః = భగవదంతుడగు శ్రీకృష్ణుడు,
జయతు జయతు = సర్వోత్కృష్టుడగునుగాక;
వృష్ణి–వంశ–ప్రదీపః = వృష్టివంశమునకు ప్రకాశకుడగు,
కృష్ణః = శ్రీకృష్ణపరమాత్మ,

జయతు జయతు = సర్వోత్కృష్టుడగునుగాక;
మేఘశ్యామలః = కారుమబ్బువలె నల్లని దేహచ్ఛాయ గల,
కోమలాంగః = సున్నితమైన అవయవములుగల శ్రీకృష్ణుడు,
జయతు జయతు = సర్వోత్కృష్టుడగును గాక;
పృథ్వీ-భార-నాశః = భూభారమును పోగొట్టునట్టి వాడగు,
ముకుందః = పరమపురుషార్థప్రదాత ముకుంద భగవానుడు,
జయతు జయతు = సర్వోత్కృష్టుడగును గాక;

తాత్పర్యము : దేవకీదేవియొక్క పుత్రుడగు ఈ దేవుడు సర్వోత్కృష్టుడగుగాక; వృష్టివంశమును యదువంశమునకు ప్రకాశకుడగు శ్రీకృష్ణపరమాత్మ సర్వోత్కృష్టుడగునుగాక; కారుమబ్బువలె నల్లని దేహఛాయగల సున్నితమైన అవయవములుగల శ్రీకృష్ణుడు సర్వోత్కృష్టుడగునుగాక; భూభారమును పోగొట్టునట్టివాడగు ముకుంద భగవానుడు సర్వోత్కృష్టుడగునుగాక,

పాఠాంతరాలు :

విభక్తులు - క్రియలు - అవ్యయాలు :

1. దేవః - **దేవః** - దేవౌ - దేవాః, అ.పుం., దేవశబ్దః, ప్ర.ఏ; 2. దేవకీనందనః - **...నందనః** - ...నందనౌ - ...నందనాః, అ.పుం., ...నందనశబ్దః, ప్ర.ఏ; 3. అయమ్ - **అయమ్** - ఇమౌ - ఇమే, మకారాన్తః పుంలిఙ్గః, ఇదమ్ శబ్దః, ప్ర.ఏ; 4. కృష్ణః - **కృష్ణః** - కృష్ణౌ - కృష్ణాః, అ.పుం., కృష్ణశబ్దః, ప్ర.ఏ; 5. ...ప్రదీపః - **...ప్రదీపః** - ...ప్రదీపౌ - ...ప్రదీపాః, అ.పుం., ...ప్రదీపశబ్దః, ప్ర.ఏ; 6. మేఘశ్యామలః - ...శ్యామలః - ...శ్యామలౌ - ...శ్యామలాః, అ.పుం., ...శ్యామలశబ్దః, ప్ర.ఏ; 7. కోమలాంగః - **కోమలాంగః** - కోమలాంగౌ - కోమలాంగాః, అ.పుం., కోమలాంగశబ్దః, ప్ర.ఏ; 8. పృథ్వీభారనాశః - **...నాశః** - ...నాశౌ - ...నాశాః, అ.పుం., ...నాశశబ్దః, ప్ర.ఏ; 9. ముకుందః - **ముకుందః** - ముకుందౌ - ముకుందాః, అ.పుం., ముకుందశబ్దః, ప్ర.ఏ; 10. జయతు - జి అభిభవే (ఓడించుట) సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లోట్, ప్ర.ఏ.

క్రియాదర్శము : లోట్ - భ్వాది

జయతు / జయతాత్	జయతామ్	జయన్తు
జయ / జయతాత్	జయతమ్	జయత
జయాని	జయావ	జయామ

ఛందస్సు : 1. అతిశక్వరీ, 2. **మాలినీ**

లక్షణము : ననమయయ యుతేయం **మాలినీ** భోగిలోకైః ।

శ్లోకపాదము / గణవిభజన – 15 అక్షరాలు, (8, 7)

జ	య	తు	జ	య	తు	దే	వో	దే	వ	కీ	న	న్ద	నో౽	యం
I	I	I	I	I	I	U	U	U	I	U	U	I	U	U
		న			న			మ			య			య

పదాదర్శము : 1. ముకుందః 2. దేవః 3. జయతు

1. ముకుందః – అ) ముకుం ముక్తిం దదాతి। ముకుం + దా + క, పృషోదరాదిత్వమ్। విష్ణుః

శ్లో॥ ముకుమవ్యయమాన్తఞ్చ నిర్వాణమోక్షవాచకమ్ ।
తద్దదాతి చ యో దేవో **ముకున్దస్తేన** కీర్తితః ॥

శ్లో॥ ముకుం భక్తిరసప్రేమవచనం వేదసమ్మతమ్ ।
యస్తద్దదాతి విప్రేభ్యో **ముకున్దస్తేన** కీర్తితః ।
– ఇతి బ్రహ్మవైవర్తే

ఆ) శ్లో॥ భాస్వత్త్రిపుణ్డ్రో భసితైస్సితస్సన్
మౌనీ జటీవల్కలవాన్ **ముకున్దః** ।
నిరంతరం చేతసి చన్ద్రచూడం
విచిన్తయన్ పంచ జజాప వర్ణాన్ ॥ – ఇతి హరివంశే

సర్వాంగభస్మోధూళనముతో తన కృష్ణరూపము శుక్లరూపము నొందగా, నొసట భస్మత్రిపుండ్రము వెలుగొందుచుండగా, జటావల్కలముల ధరించి, మౌనము నవలంబించి ముకున్దుడు చిత్తమున అనితరముగ **చంద్రశేఖరుని** ధ్యానించుచు, పంచాక్షర మహామంత్రము (నమశ్శివాయ)ను జపించెను.

ఇ) శ్లో॥ యశోదే చ ప్రయత్నేన స్వాత్మనః పుత్రమీశ్వరమ్ ।
రామ! నారాయణానంత! **ముకుంద!** మధుసూదన! ॥

శ్లో॥ కృష్ణ! కేశవ! కంసారే! హరే! వైకుంఠ! వామన! ।
ఇత్యేకాదశనామాని పఠేద్వా పాఠయేదితి ॥

శ్లో॥ జన్మకోటి సహస్రాణాం పాతకాదేవ ముచ్యతే ॥
– ఇతి బ్రహ్మవైవర్తే – 3 అ.

ఇవ్విధముగనే శ్రీకులశేఖరాళ్వార్లు 'ముకుందమాలా' స్తోత్రమును రచించి మనకందఱకు శ్రేయోమార్గమును కల్పించినారు.

ఈ) తన భక్తులను వారియొక్క కర్మబంధాలనుండి విముక్తుడిని గావించి మఱు జన్మనొందకుండా పరమపురుషార్థమైన మోక్షాన్ని / పరమపద ప్రాప్తిని ఇచ్చి తన వద్దకు అక్కున చేర్చుకునేవాడు ముకుందుడు.

ఉ) శ్లో॥ జీవో వినయితా సాక్షీ **ముకున్దో**ఽమితవిక్రమః ।
అమ్భోనిధిరనన్తాత్మా మహోదధిశయోఽన్తకః ॥
55 (515వ నామము)
– ఇతి శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రమ్

భాష్యమ్ : త్రైర్తికాన్త్యగరిమ్ణా ప్రార్థితః స్వయం ముక్తిభూమిం దదాతీతి **ముకున్దః**, పృషోదరాదిత్వాత్ సాధుః – శ్రీపరాశరభట్టరువారు.

ఊ) శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రమ్ – ధ్యానశ్లోకమ్

శ్లో॥ క్షీరోదన్వత్ప్రదేశే శుచిమణివిలసత్సైకతే మౌక్తికానాం
మాలాక్లప్తాసనస్థస్స్ఫటికమణినిభైర్మౌక్తికైర్మణ్డితాఙ్గః ।
శుభ్రైరభ్రైరదభ్రైరుపరివిరచితైర్ముక్తపీయూషవర్షై –
రానన్దీ నః పునీయాదరినలినగదాశఙ్ఖపాణి**ర్ముకున్దః** ॥

2. **దేవః** – అ) దీవ్యతి ఆనందేన క్రీడతీతి । దివ్ + అచ్ । దేవతా.

శ్లో॥ **దేవా**నృషీన్ మనుష్యాంశ్చ పిత్రూన్ గృహ్యాశ్చ దేవతాః ।
పూజయిత్వా తతః పశ్చాద్ గృహస్థః శేషభుగ్ భవేత్ ॥
– ఇతి మనుః 3/117

దేవతలను, ఋషులను, మనుష్యులను, పితరులను, గృహదేవతలను అన్నాదులచే బూజించి ఆ పిమ్మట గృహస్థుడు మిగత యన్నము – భుజింపవలయును.

ఆ) శ్లో॥ ఈశానదేవచరణాభరణేన నీవీ-
దామోదరస్థిరయశఃస్తబకోద్గమేన ।
లీలాశుకేన రచితం తవ **దేవ!** కృష్ణ!
కర్ణామృతం వహతు కల్పశతాంతరేఽపి ॥

శ్రీకృష్ణకర్ణామృతే 1-111

'శివుని పాదారవిందములయందు భక్తికలిగి, పూగుత్తికై యెగురు లీలాశుకము వలె, నీ కీర్తియందు మిగులాసక్తి గల్గియుండు లీలాశుకుడను కవి కర్ణామృతముగా రచించిన యీ కర్ణామృతగ్రంథము పెక్కు కల్పములుండునుగాక.

ఇవ్విధముగనే శ్రీకులశేఖరాళ్వార్ల విరచితమైన ఈ 'ముకుందమాలా' గ్రంథమును పెక్కు కల్పములుండునుగాక.

3. **జయతు :** జి-అభిభవే (ఓడించుట) భ్వాది, లోట్-ప్ర.ఏ.

శ్లో॥ జయతు జయతు లక్ష్మీర్లక్షణాలంకృతాఙ్గీ
జయతు జయతు పద్మా పద్మసద్మాభివన్ద్యా ।
జయతు జయతు విద్యా విష్ణువామాంకసంస్థా
జయతు జయతు సమ్యక్సర్వసంపత్కారశ్రీః ॥

శ్లో॥ జయతు జయతు దేవీ దేవసంఘాభిపూజ్యా
జయతు జయతు భద్రా భార్గవీ భాగ్యరూపా ।
జయతు జయతు నిత్యా నిర్మలజ్ఞానవేద్యా
జయతు జయతు సత్యా సర్వభూతాంతరస్థా ॥

శ్లో॥ జయతు జయతు రమ్యా రత్నగర్భాంతరస్థా
జయతు జయతు శుద్ధా శుద్ధజాంబూనదాభా ।
జయతు జయతు కాన్తా కాన్తిమద్బాసితాఙ్గీ
జయతు జయతు శాన్తా శీఘ్రుమాగచ్ఛ సౌమ్యే! ॥

- ఇత్యథర్వణరహస్యే - ఉత్తరభాగే ఆద్యాది
శ్రీమహాలక్ష్మీహృదయస్తోత్రే - 15, 16, 17 శ్లోకాలు.

ఇవ్విధముగనే శ్రీకులశేఖరాళ్వార్ల విరచితమైన ఈ 'ముకుందమాలా' యందలి ఈ ఒ_వ శ్లోకమున్నూ **'మహామంత్ర'**మే.

నిరతము 'శ్రీలక్ష్మీ-నారాయణు'లను స్మరించుదుముగాక.

4. అ) ఇదే నడకనున్న శ్రీరామకర్ణామృతమునందున్న శ్లోకమును చూడుడు

శ్లో॥ జయ జయ రఘురామ! శ్రీముఖాంభోజభానో!
జయ జయ రఘువీర! శ్రీమదంభోజనేత్ర! ।
జయ జయ రఘునాథ! శ్రీకరాభ్యర్చితాంఘ్రే!
జయ జయ రఘువర్య! శ్రీశ! కారుణ్యసింధో! ॥ 1-97

సంబోధనప్రథమావిభక్త్యంతములతో అత్యన్తసుందరముగా సాగిన ఈ శ్లోకమున శ్రీరామచంద్రుడు కీర్తింపబడినాడు.

ఆ) శ్లో॥ జానాతి రామ! తవ నామరుచిం మహేశో
జానాతి గౌతమసతీచరణప్రభావమ్ ।
జానాతి దోర్బలపరాక్రమమీశచాపో
జానాత్యమోఘపటుబాణగతిం పయోధిః ॥ 1-36

ఓ రామా! నీ నామముయొక్క రుచిని మహేశుడు ఎఱుగును.
నీ పాదసామర్థ్యమును అహల్య ఎఱుగును.
నీ భుజపరాక్రమము శివధనుస్సు ఎఱుగును.
నీ బాణప్రయోగమును సముద్రుడు ఎఱుగును.

5. శ్లో॥ **జయతు జయతు** రామో జానకీవల్లభో_యం
జయతు జయతు రామశ్చంద్రచూడార్చితాంఘ్రిః ।
జయతు జయతు వాణీనాథనాథః పరాత్మా
జయతు జయతు రామో నాథనాథః కృపాళుః ॥

అనే ఈ శ్లోకమున్ను 'ముకుందమాలా' ఈ ద్వితీయ శ్లోకమునకు ప్రతిబింబ ప్రాయముగా నున్నది.

3

అవతారిక : ఈ శ్లోకమున ఎటువంటి జన్మమందును **'నిన్ను మఱువకుండుట'** కలుగునుగాక, అని చెప్పబడుచున్నది.

శ్లో॥ ముకున్ద! మూర్ధ్నా ప్రణిపత్య యాచే
భవన్తమేకాన్తమియన్తమర్థమ్ ।
'అవిస్మృతిస్త్వచ్చరణారవిన్దే
భవే భవే మేఽస్తు భవత్ప్రసాదాత్ ॥' ***3***

పదవిభాగము :

ముకున్ద! మూర్ధ్నా ప్రణిపత్య, యాచే,
భవంతమ్, ఏకాంతమ్, ఇయంతమ్, అర్థమ్ ।
అవిస్మృతిః, త్వత్ + చరణ + అరవిందే,
భవే భవే, మే, అస్తు, భవత్ప్రసాదాత్ ॥

అన్వయక్రమము : ముకున్ద! మూర్ధ్నా ప్ర + నిపత్య భవంతమ్ ఏకాంతమ్ ఇయంతం యాచే, భవత్ప్రసాదాత్ త్వత్ + చరణారవిందే అవిస్మృతిః మే భవే భవే అస్తు.

ప్రతిపదార్థము :

ముకున్ద! = ఓ ముకుంద!
మూర్ధ్నా = శిరస్సుతో
ప్రణిపత్య = త్రికరణశుద్ధిగా సేవించి,
భవంతమ్ = నిన్ను,
ఏకాంతమ్ = వేరొక్క ఫలము నాశింపకుండా
ఇయంతమ్ = ఈ మాత్రపు
అర్థమ్ = వెసులుబాటును
యాచే = అర్థించుచున్నాను.
భవత్ప్రసాదాత్ = నీ అనుగ్రహమువలన,
త్వత్ + చరణారవిందే = నీ పాదారవిందములందు
అవిస్మృతిః = మఱుపు లేకుండుట,

మే = నాకు,
భవే భవే = ప్రతి జన్మమునందును
అస్తు = కలుగును గాక!

తాత్పర్యము : ఓ ముకుంద! శిరస్సుతో త్రికరణశుద్ధిగా సేవించి, నిన్ను, వేరొక్క ఫలమాశింపకుండా ఈమాత్రపు వెసులుబాటును అర్థించుచున్నాను. **'నీ అనుగ్రహము వలన నీ పాదపద్మములందు మఱపులేకుండుట నాకు ప్రతిజన్మమందును కలుగునుగాక.'**

పాఠాంతరాలు :

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. ముకుంద! – (హే) **ముకుంద!** – (హే) ముకుందౌ! – (హే) ముకుందాఃǃ, అ.పుం., ముకుందశబ్దః, సం.ప్ర.ఏ; 2. మూర్ధ్నా – **మూర్ధ్నా** – మూర్ధభ్యామ్ – మూర్ధభిఃǃ, నకారాన్తఃǃ, పుంలిఙ్గ, మూర్ధన్‌శబ్దః, తృ.ఏ; 3. ప్రణిపత్య – (ప్రనిపత్‌ల్యప్) అవ్యయము; 4. భవంతమ్ – **భవన్తమ్** – భవన్తౌ – భవతఃǃ, తకారాన్తఃǃ, పుంలిఙ్గఃǃ, భవత్‌శబ్దః, ద్వి.ఏ; 5. ఏకాంతమ్ – **ఏకాన్తమ్** – ఏకాన్తౌ – ఏకాన్తాన్, అకారాన్తఃǃ, పుంలిఙ్గఃǃ, ఏకాన్తశబ్దః, ద్వి.ఏ; 6. ఇయంతమ్ – **ఇయన్తమ్** – ఇయన్తౌ – ఇయన్తఃǃ, తకారాన్తఃǃ పుంలిఙ్గఃǃ, ఇయత్‌శబ్దః, ద్వి.ఏ; 7. అర్థమ్ – **అర్థమ్** – అర్థౌ – అర్థాన్, అకారాన్తఃǃ పుంలిఙ్గఃǃ, అర్థశబ్దః, ద్వి.ఏ; 8. యాచే – టూయాచృ – యాచ్ఞాయామ్, సకర్మకమ్, సేట్, ఉభయపదీ, ఉ.ఏ; 9. భవత్ప్రసాదాత్ – **...ప్రసాదాత్** – ...ప్రసాదాభ్యామ్ – ...ప్రసాదేభ్యఃǃ, అకారాన్తఃǃ, పుంలిఙ్గఃǃ, ...ప్రసాదశబ్దః, పం.ఏ; 10. ...అరవిందే – **...అరవిందే** – ...అరవిందయోఃǃ – ...అరవిందేషుǃ, అకారాన్తఃǃ, నపుం.లిఙ్గఃǃ, అరవిందశబ్దః, స.ఏ; 11. అవిస్మృతిః – **అవిస్మృతిః** – అవిస్మృతే – అవిస్మృతయఃǃ, ఇకారాన్తఃǃ, స్త్రీలిఙ్గఃǃ, అవిస్మృతిశబ్దః, ప్ర.ఏ; 12. అస్తు – అస(అస్) భువి (ఉండుట), అకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లోట్, ప్ర.ఏ; 13. భవే భవే – ద్విరుక్తభవశబ్దః, అకారాన్తఃǃ, పుంలిఙ్గఃǃ, సప్తమీ ఏకవచనాంతఃǃ.

క్రియాదర్శము : అస్తు – లోట్ – అదాది (2)

అస్తు / స్తాత్	స్తామ్	సన్తు
ఏధి / స్తాత్	స్తమ్	స్త
అసాని	అసావ	అసామ

ఛందస్సు : 1. త్రిష్టుభ్ 2. **ఉపేన్ద్రవజ్రా**

లక్షణము : ఉపేన్ద్రవజ్రా ప్రథమే లఘౌ సా ।

శ్లోకపాదము / గణవిభజన 11 అక్షరాలు (5, 6)

ము కు న్ద! మూ ర్ధ్నా ప్ర ణి ప త్య యా చే
I U I U U I I U I U U
జ త జ గ గ

పదాదర్శము : ముకుంద దశాక్షరీమంత్రము

మొదటి శ్లోకములో కృష్ణుని పిలిచి, రెండవ శ్లోకములో ఎదుట నిలచిన కృష్ణునకు జయము పలికి, యిచట నుండి శ్రీకులశేఖరులు స్తోత్రము చేయుచున్నారు. ఈ శ్లోకము **ముకుంద** తో ప్రారంభమగుటవలన 'ముకుందమాలా' యను నామము ఈ స్తోత్రమునకు కలిగెను. ఇందు **'ముకుందదశాక్షరీమంత్రము'** నిక్షేపితమైనదని పెద్దలు చెప్పుదురు అని శ్రీభాష్యం అప్పలాచార్యులు వారు 'ముకుందమాలా' స్తోత్రమునకు వారు అందించిన వ్యాఖ్యాన గ్రంథమున పేర్కొనినారు.

'ముకుందదశాక్షరీమంత్రము' ఇట ప్రదర్శింపబడుతున్నది. శ్రీ సమతామూర్తి స్ఫూర్తికి నమస్సులతో

గోపీజనవల్లభాయ స్వాహా

శ్లో॥ అథ గోపాలమనవః ప్రోచ్యన్తే స్వేష్టసాధకాః । 14-51

శ్లో॥ గోపీజనపదస్యాన్తే వల్లభాయాగ్నిసుందరీ ।
దశాక్షరో మనుః ప్రోక్తో మనోరథఫలప్రదః ॥ 52

శ్లో॥ నారదోఽస్య విరాట్ కృష్ణో మునిపూర్వాః సమీరితాః ।
బీజశక్తీ తు విజ్ఞేయే క్రమాత్కామానలప్రియే ॥ 53

విరాట్ ఛందః, క్లీం బీజమ్, స్వాహా శక్తిః

శ్లో॥ ఆచక్రాయహృదాఖ్యాతం విచక్రాయ శిరోఽపి చ ।
సుచక్రాయ శిఖాపశ్చాత్ త్రైలోక్యరక్షణం తతః ॥ 54

శ్లో॥ చక్రాయ కవచం ప్రోక్తమసురాన్తకశబ్దతః ।
చక్రాయాస్త్రమిదం కుర్యాదఙ్గానాం పంచకం మనోః ॥ 55

శ్లో॥ సర్వాంగే త్రిమనుం న్యస్య వర్ణన్యాసం సమాచరేత్ ।
మస్తకే నేత్రయోః శ్రుత్యోర్నసోర్వక్త్రే హృదంబుజే ॥ 56

శ్లో॥ జఠరే లింగదేశే చ జానునోః పాదయోరపి ।
వర్ణాంస్తారపుటాన్న్యస్యేద్విన్ధ్యాన్నమసాయుతాన్ ॥ 57

-ధ్యానమ్-

శ్లో॥ వృన్దారణ్యగకల్పపాదపతలే సద్రత్నపీఠే ఽమ్బుజే
శోణాభే వసుపత్రకే స్థితమజం పీతామ్బరాలంకృతమ్ ।
జీమూతాభమనేకభూషణయుతం గోగోపగోపీవృతం
గోవిందం స్మర సుందరం మునియుతం వేణుం రణన్తం స్మరేత్ ॥ 58

– ఇతి మంత్రమహోదధౌ – 14 తరంగః

'ఏ జన్మమునందైనను, ఏ స్థితియందైనను నిరతము నిన్ను మఱువకుండుటయే' అని శ్రీకులశేఖరాళ్వార్లు ఆ ముకుందుణ్ణి ఈ మంత్రముతో మనము భగవత్సాన్నిధ్యాన్ని చేరే సులభతరుణోపాయమును ఇట చూచించినట్లైనది.

4

అవతారిక : ఈ శ్లోకమున ఐహికాముష్మికసుఖములను వలదని చెప్పుచున్నారు.

శ్లో॥ నాహం వన్దే తవ చరణయోర్ద్వన్ద్వమద్వన్ద్వహేతోః
కుమ్భీపాకం గురుమపి హరే! నారకం నాపనేతుమ్ ।
రమ్యా రామా మృదుతనులతా నన్దనే నాపి రన్తుం
భావే భావే హృదయభవనే భావయేయం భవన్తమ్ ॥ **4**

పదవిభాగము :

న, అహమ్, వన్దే, తవ, చరణయోః, ద్వన్ద్వమ్, అద్వన్ద్వహేతోః
కుంభీపాకమ్, గురుమ్, అపి, హరే! నారకమ్, న, అపనేతుమ్ ।

రమ్యాః రామాః మృదు-తను-లతాః, నందనే, న, అపి, రన్తుమ్,
భావే భావే, హృదయ-భవనే, భావయేయమ్, భవన్తమ్ ।

అన్వయక్రమము : హరే! అహమ్ అద్వంద్వహేతోః తవ చరణయోః ద్వంద్వం న వన్దే. గురుమ్ కుంభీపాకం నారకమ్ అపనేతుమ్ అపి న వందే, నందనే రమ్యాః రామాః మృదు-తను-లతాః రామాః రంతుమ్ అపి న వందే. భావే భావే హృదయ-భవనే భవంతం భావయేయమ్.

ప్రతిపదార్థము :

హే హరే! = ఓ హరీ,
అహమ్ = నేను,
అద్వంద్వహేతోః + అపి = ద్వంద్వాతీతస్థితి లేకుండుటకై
తవ = నీ
చరణయోః = పాదములయొక్క
ద్వంద్వమ్ = జంటను
న వందే = సేవింపను
గురుమ్ = ఓర్వరానిదైన
కుంభీపాకమ్ = కుంభీపాకమును
నారకమ్ = నరకమును
అపనేతుమ్ అపి = పోగొట్టుకోనుటకు కూడ,
న వందే = సేవింపను.
నందనే = నందనవనమునో (ఇంద్రుని యుద్యానవనములో)
మృదు-తను-లతాః = మృదువైన తీగలవంటి దేహముగల,
రమ్యాః = అందమైన,
రామాః = స్త్రీలను గూర్చి,
రంతుమ్ అపి = రమించుటకున్ను
న వందే = సేవింపను.
భావే భావే = ప్రతి తలంపునందును,
హృదయ-భవనే = హృదయమనే గూటి యందు
భవంతమ్ = నిన్ను
భావయేయమ్ = భావింతును.

తాత్పర్యము : ఓ హరీ! నీ పాదద్వంద్వమును ద్వంద్వాతీతస్థితిలేకుండుట కొఱకున్ను సేవింపను, ఓర్వరానిదైన కుంభీపాకమను నరకమును పోగొట్టుకొనుటకు కూడ సేవింపను. నందనోద్యానవనంలో మృదువైన తీగలవంటి దేహముగల అందమైన స్త్రీల తోడ రమించుటకున్ను సేవింపను. ప్రతి తలంపునందును హృదయమనే గూటియందు నిన్ను (నిరతము) భావింతును. ఓ స్వామీ.

ఈ శ్లోకమునకు పూర్వులు అందించిన **వేఱర్థము** ఇట యథాతథంగా ఇవ్వబడుచున్నది.

(అ = అకారవాచ్యుడా!, ద్వందహేతోః = భార్యాభర్తల చేరిక వలన గలుగు ద్వంద్వసుఖమునకుగాను, నాహం వందే తవ చరణయోర్ద్వంద్వమ్ = నీ చరణద్వయమును సేవింపనేరను, హరే! = ఓ హరీ, ఆప = ఈశ్వరాంతరరహితా = అనగా అధికుడా!, నారకమ్ = అనేక మనుజులు సుఖపడునట్టి, కుంభీపాకమ్ = పాత్రమున చేయబడిన వంటను, గురుమపి = అధికముగానైనను, న నేతుమ్ = తీసుకొనుటకు సేవింపను, అనేకులు సుఖపడునట్లు అధికముగ వంటలు కావలెనని కోరను; నందనేన = కుమారునితో గూడి, రమ్యాః = సుందరులు, మృదుతనులతాః = కోమలమైన తీగవంటి మేనులు గల, రామాః = స్త్రీలను, న రంతుమపి = అనుభవించుటకు నమస్కరింపను.)

పాఠాంతరాలు :

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. న – అవ్యయము; 2. అహమ్ – **అహమ్** – ఆవామ్ – వయమ్, దకారాన్తః, పుంలిఙ్గః, అస్మత్ శబ్దః, ప్ర.ఏ; 3. తవ – **తవ/తే** – యువయోః/వామ్ – యుష్మాకమ్/వః, దకారాన్తః, పుంలిఙ్గః, యుష్మచ్ఛబ్దః, ష.ఏ; 4. ...హేతోః (హితున్) – **...హేతోః** – ...హేత్వోః – ...హేతూనామ్, ఉకారాన్తః, పుంలిఙ్గః, ...హేతుశబ్దః, ష.ఏ; 5. చరణయోః – చరణస్య – **చరణయోః** – చరణానామ్, అకారాన్తః, పుంలిఙ్గః, చరణశబ్దః, ష.ద్వి; 6. ద్వంద్వమ్ (ద్వౌ ద్వౌ సహాభివ్యక్తౌ) – **ద్వంద్వమ్** – ద్వంద్వౌ – ద్వంద్వాన్, అకారాన్తః, పుంలిఙ్గః, ద్వంద్వశబ్దః, ద్వి.ఏ; 7. గురుమ్ – **గురుమ్** – గురూ – గురూన్, ఉకారాన్తః, పుంలిఙ్గః, గురుశబ్దః, ద్వి.ఏ; 8. కుంభీపాకమ్ (కుంభీపచ్/ఘఞ్) – **కుంభీపాకమ్** – కుంభీపాకౌ – కుంభీపాకాన్, అకారాన్తః, పుంలిఙ్గః, ఏవం నారకః, కుంభీపాకశబ్దః, ద్వి.ఏ; 9. అపనేతుమ్ – అవ్యయము – అప, ణీఞ్–ప్రాపణే,

నేతుమ్ – తుమున్ ప్రత్యయాంతమ్; 10. నందనే – **నందనే** – నందనయోః – నందనేషు, అకారాన్తః, పుంలిఙ్గః, నందనశబ్దః, స.ఏ; 11. రామాః – రామామ్ – రామే – రామాః, ఆకారాన్తః, స్త్రీలిఙ్గః, రామాశబ్దః, ద్వి.బ; ఏవం ... లతాః, రమ్యా చ; 12. రంతుమ్ – అవ్యయము, – రము – క్రీడాయామ్, తుమున్ ప్రత్యయాంతమ్; 13. అపి – అవ్యయము; 14. హృదయభవనే – **...భవనే** – ...భవనయోః – ...భవనేషు, అకారాన్తః, నపుం., భవనశబ్దః, స.ఏ; 15. వందే – 'వది' అభివాదనస్తుత్యోఃు, భ్వాది, సకర్మకమ్, సేట్, ఆత్మనేపదీ, లట్ – ఉ.ఏ; 16. భావయేయమ్ – భూ సత్తాయామ్, భ్వాది, అకర్మకమ్, సేట్, పరస్మైపదీ, ణిచ్ వి.లిఙ్, ఉ.ఏ; 17. భావే భావే – ద్విరుక్తభావశబ్దః, అకారాన్తః, పుంలిఙ్గః, సప్తమీ ఏకవచనాంతః; 18. హరే! – **(హే) హరే!** – (హే) హరీ! – (హే) హరయః, ఇకారాన్తః పుంలిఙ్గో హరిశబ్దః, సం.ప్ర.ఏ.

క్రియాదర్శము :

1. భావయేయమ్ – భ్వాది – వి.లిఙ్ – ణిచ్, ఉ.ఏ.

భావయేత్	భావయేతామ్	భావయేయుఃు
భావయేఃు	భావయేతమ్	భావయేత
భావయేయమ్	భావయేవ	భావయేమ

2. వందే – భ్వాది – లట్ – ఉ.ఏ.

వన్దతే	వన్దేతే	వన్దన్తే
వన్దసే	వన్దేథే	వన్దధ్వే
వన్దే	వన్దావహే	వన్దామహే

ఛందస్సు : 1. అత్యష్టి 2. **మందాక్రాన్తా**

లక్షణము : మందాక్రాన్తామ్బుధిరసనగైర్మోభనౌ తౌ గయుగ్మమ్

శ్లోకపాదము / గణవిభజన 17 అక్షరాలు (4, 6, 7)

నా	హం	వ	న్దే	త	వ	చ	ర	ణ	యో	ద్వ్యం	ద్వ	మ	ద్వం	ద్వ	హే	తోఃు
U	U	U	U	I	I	I	I	I	U	U	I	U	U	I	U	U
		మ		భ		న			త			త		గ	గ	

పదాదర్శము :

1. **హరిః** (హరతి పాపానీతి। హృ + 'హృపిషిరుహీతి' ఇన్) విష్ణుః – అని హలాయుధకోశము.

అ) శ్లో॥ విష్ణుః కృష్ణుః కేశవో మంజుకేశీ
శ్రీవత్సాఙ్కః శ్రీపతిః పీతవాసాః ।
విష్వక్సేనో విశ్వరూపో మురారిః
శౌరిః శార్ఙ్గీ పద్మనాభో **ముకుందః** ॥ 21

శ్లో॥ గోవిందో ధరణిధరః సుపర్ణకేతు –
ర్వైకుణ్ఠో జలశాయనశ్చతుర్భుజశ్చ ।
దైత్యారిర్మధుమథనో రథాఙ్గపాణి –
ర్దాశార్హః క్రతుపురుషో వృషాకపిః స్యాత్ ॥ 22

శ్లో॥ జనార్దనాధోక్షజవాసుదేవం దామోదరం శ్రీధరమచ్యుతం చ ।
ఉపేన్ద్రమిన్ద్రావరజం చ బభ్రుం **హరిం** హృషీకేశముదాహరన్తి ॥ 23

శ్లో॥ ఆత్మభూః పుండరీకాక్షః శ్రీవత్సో విష్టరశ్రవాః ।
నారాయణో జగన్నాథో వనమాలీ గదాధరః ॥ 24

శ్లో॥ సనాతనో జినః శంభుర్విధిర్వేధా గదాగ్రజః ।
కైటభారిరజో జిష్ణుః కంసజిత్పురుషోత్తమః ॥ 25

ఇలా **'హలాయుధకోశము'** 56 నామములను 'హరి'కి పేర్కొన్నది.

ఆ) మహామంత్రము : శ్లో॥ **హరే! కృష్ణ! హరే! కృష్ణ!**
కృష్ణ! కృష్ణ! హరే! హరే! ।
హరే! రామ! హరే! రామ!
రామ! రామ! హరే! హరే! ॥

ఇది **యాజుషీయకలిసంతారణోపనిషత్** నందలి మంత్రభాగము.
ఇతి షోడశకం నామ్నాం కలికల్మషనాశనమ్,

శ్లో॥ యద్దివ్యనామస్మరతాం సంసారో గోష్పదాయతే ।
స్వానన్యభక్తిర్భవతి తద్రామ పరమాశ్రయే ॥

ఓం సహనావవత్వితి శాంతిః

ఇ) సచ్చిదానందభక్తివినోదఠాగూర్‌వారి మహామంత్రవ్యాఖ్య యథాతథంగా ఇవ్వబడుతుంది.

హరే! – నా మనస్సును హరించి సంసారబంధమునుండి విడిపింపుము.

కృష్ణ! – నా చిత్తము నాకర్షింపుము.

హరే! – నీ మాధుర్యముచే నా మనస్సును హరించుము.

కృష్ణ! – నీ భక్తులద్వారా భక్తిని ప్రసాదించి నా చిత్తమును శోధింపుము.

కృష్ణ! – నీ నామరూపగుణలీలాదులందు నాకు నిష్ఠను కల్గింపుము.

కృష్ణ! – నాకు నీయందు రుచి కల్గించుము.

హరే! – నీకు సేవచేయుటకు యోగ్యతను కల్గింపుము.

హరే! – నీకు సేవచేయుటకు నన్నాదేశింపుము.

హరే! – నీ ప్రియతమభక్తులతో కలసి నీకభీష్టమగు లీలను నేను దర్శించునట్లు చేయుము.

రామ! – నీ నామరూపగుణలీలాదులయందు నన్ను వినియోగింపుము.

హరే! – ఓ రాధికా! నీ ప్రియతముడగు శ్రీకృష్ణునితో కూడా నీ అభీష్టలీలను నాకు సందర్శింపచేయుము.

రామ! – నీ సేవకు యోగ్యునిగా నన్నొనర్పుము.

రామ! – ఓ రాధారమణా! నీ ప్రియతమయగు రాధతో గూడి నీ అభీష్టలీలను దర్శనము చేయించుము.

రామ! – అంతరంగభక్తులతో క్రీడించు కృష్ణా! నన్ను నీ నామరూపలీలా స్మరణాదులయందు సంబంధము కలిగియుండువానినిగా చేయుము.

హరే! – నన్ను నీవానినిగా అంగీకరించి నీతో క్రీడించునట్లు చేయుము.

హరే! – నన్ను నీవైపు ఆకర్షించి నాతో రమింపుము.

ఈ మహామంత్రము సాక్షాత్ ఉపనిషత్సారము. శ్రీకులశేఖరాళ్వార్లు రచించిన 'ముకుందమాలా' స్తోత్రమునందలి నాల్గవ శ్లోకమున్నూ ఉపనిషత్ సారమే. జ్ఞానప్రదాయినీ.

ఉ) ఇట శ్రీ కోదండరామసేవకధర్మసమాజము – దాసకుటి, అంగలకుదురు వారు 1953లో ప్రచురించిన **'శ్రీశ్రీ మహామంత్రకల్పతరువు'** గ్రంథమును అనుసంధానము చేసుకుందురుగాక.

5

అవతారిక : ఈ శ్లోకమున సుఖములకు హేతువుగ నుండు 'ధర్మార్థకామము'లను పురుషార్థములందును 'ఆశ' లేదని చెప్పుచున్నారు.

శ్లో॥ నాస్థా ధర్మే న వసునిచయే నైవ కామోపభోగే
యద్యద్భవ్యం భవతు భగవన్! పూర్వకర్మానురూపమ్ ।
ఏతత్ప్రార్థ్యం మమ బహుమతం జన్మజన్మాన్తరేఽపి
త్వత్పాదామ్భోరుహయుగగతా నిశ్చలా భక్తిరస్తు ॥ 5

పదవిభాగము :

న + ఆస్థా, ధర్మే, న, వసు–నిచయే, న + ఏవ, కామ + ఉపభోగే,
యత్ + యత్, భవ్యమ్, భవతు, భగవన్!, పూర్వ–కర్మ–అనురూపమ్ ।
ఏతత్, ప్రార్థ్యమ్, మమ, బహుమతమ్, జన్మజన్మాన్తరే + అపి,
త్వత్ + పాద + అంభోరుహ–యుగ–గతా, నిశ్చలా, భక్తిః, అస్తు ॥

అన్వయక్రమము : (హే) భగవన్! మమ ధర్మే ఆస్థా న. వసు–నిచయే ఆస్థా న. కామ + ఉపభోగే ఆస్థా న + ఏవ, పూర్వ–కర్మ–అనురూపం యత్ యత్ భవ్యం (తత్) భవతు. ఏతత్ మమ బహుమతం ప్రార్థ్యమ్. జన్మజన్మాంతరే + అపి త్వత్ + పాద + అంభోరుహ–యుగ–గతా నిశ్చలా భక్తిః మమ అస్తు.

ప్రతిపదార్థము :

(హే) భగవన్! = ఓ స్వామీ,

మమ = నాకు,
ధర్మే = ధర్మమునందు,
ఆస్థా న = ఆసక్తి లేదు.
వసు-నిచయే = ధనరాశియందు
ఆస్థా న = ఆసక్తి లేదు.
కామ + ఉపభోగే = కామభోగాలనుభవించుటయందును
ఆస్థా న + ఏవ = ఆసక్తి లేనే లేదు.
పూర్వ-కర్మ-అనురూపమ్ = గతములో చేసిన కర్మకు తగినట్లు
యత్ యత్ = ఏదేది
భవ్యమ్ = జరుగదగియున్నదో (తత్ = అది)
భవతు = అగుగాక.
ఏతత్ = ఇది,
మమ = నాకు
బహుమతమ్ = అభీష్టమైనది,
ప్రార్థ్యమ్ = కోరదగినది.
జన్మ-జన్మాంతరేఽపి = ప్రతి జన్మమునందును,
త్వత్ + పాద-అంభోరుహ-యుగ-గతా = నీ పాదపద్మముల జంట
యందు అచంచలమైన,
నిశ్చలా = దృఢమైన,
భక్తిః = భక్తి,
మమ = నాకు,
అస్తు = కలుగుగాక.

తాత్పర్యము : ఓ స్వామీ! నాకు ధర్మమునందు ఆసక్తిలేదు. ధనరాశియందు ఆసక్తి లేదు. కామభోగాలనుభవించుటయందును ఆసక్తి లేనే లేదు. పూర్వం చేసిన కర్మకు తగినట్లు ఏదేది జరుగదగియున్నదో అది జరుగుగాక. ఇది నాకు అభీష్టమైనది, కోరదగినది. ప్రతి జన్మమునందును నీ పాదపద్మముల జంటయందు దృఢమైన భక్తి నాకు కలుగుగాక.

పాఠాంతరాలు : 1. యద్యద్భవ్యం భవతు – యద్భావ్యం తద్భవతు.

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. హే భగవన్! – **హే భగవన్!** – హే భగవన్తౌ! – హే భగవన్తః, తకారాన్తః పుంలిఙ్గో, భగవత్‌శబ్దః, సం.ప్ర.ఏ; 2. మమ – దకారాన్తః, పుంలిఙ్గోఽస్మచ్ఛబ్దః, షష్ఠీవిభక్తీ, ఏకవచనాంతః; 3. ధర్మే – (ధ్రియేతి లోకోఽనేన ధరతి లోకం వా ధృమన్) – **ధర్మే** – ధర్మయోః – ధర్మేషు, అకారాన్తః, పుంలిఙ్గో ధర్మశబ్దః, స.ఏ; 4. ఆ స్థా – (ఆ స్థా అఙ్) – **ఆస్థా** – ఆస్థే – ఆస్థాః, ఆకారాన్తః, స్త్రీలింగః, ఆస్థాశబ్దః, ప్ర.ఏ; 5. ...భోగే – **...భోగే** – ...భోగయోః – ...భోగేషు, అకారాన్తః, పుంలిఙ్గః, ...భోగశబ్దః, స.ఏ; 6. అనురూపమ్ – రూపస్య సాదృశ్యం యోగ్యత్వం వా – అవ్యయము; 7. భవ్యమ్ – భూ – యత్ ప్రత్యయాన్తము, కృద్వృత్తి, **భవ్యం** – భవ్యే – భవ్యాని; అకారాన్తః, నపుం., భవ్యత్‌శబ్దః, ప్ర.ఏ; 8. ...జన్మాంతరే – **...అన్తరే** – ...అన్తరయోః – ...అన్తరేషు, అకారాన్తః, నపుంసకలిఙ్గః, ...అంతరశబ్దః, స.ఏ; 9. ...యుగగతా – **...గతా** – ...గతే – ...గతాః, ఆకారాన్తః స్త్రీలింగో గతాశబ్దః, ప్ర.ఏ; 10. నిశ్చలా – (నిర్ చల్ అచ్ టాప్) – **నిశ్చలా** – నిశ్చలే – నిశ్చలాః, ఆకారాన్తః, స్త్రీలిఙ్గో నిశ్చలాశబ్దః, ప్ర.ఏ; 11. భక్తిః – (భజ్ క్తిన్) – **భక్తిః** – భక్తీ – భక్తయః, ఇకారాన్తః, స్త్రీలిఙ్గో భక్తిశబ్దః, ప్ర.ఏ; 12. అస్తు – అస(అస్) భువి (ఉండుట) అకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లోట్, ప్ర.ఏ; 13. యత్ – **యత్** – యే – యాని, దకారాన్తః, నపుం.లిఙ్గః, యత్ శబ్దః, ప్ర.ఏ; 14. బహుమతమ్ – (బహుభిర్మతమ్), **బహుమతమ్** – బహుమతే – బహుమతాని, అకారాన్తః, నపుంసకలింగః, ప్ర.ఏ.

క్రియాదర్శము : అస్తు – 3వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

ఛందస్సు : 1. అత్యష్టి, 2. **మందాక్రాన్తా.** – 4వ శ్లోకవ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : ఈ శ్లోకమున పరమపురుషార్థముగా **'భక్తి'**నే కోరుచున్నాడు.

భక్తిః – అ) భజ్యతే ఇతి, భజ్ + క్తిన్, స్త్రీలింగ ఇకారాన్తశబ్దః, ఈశ్వరే పరానురక్తిః

శ్లో॥ అన్యాభిలాషితాశూన్యం జ్ఞానకర్మాద్యనావృతమ్ ।
ఆనుకూల్యేన కృష్ణానుశీలనం **భక్తి**రుచ్యతే ॥
– భక్తిరసామృతసింధౌ

శ్లో॥ నాథ! యోనిసహస్రేషు యేషు యేషు వ్రజామ్యహమ్ ।
తేషు తేష్వచ్యుతా భక్తిరచ్యుతాస్తు సదా త్వయి ॥

శ్లో॥ యా ప్రీతిరవివేకానాం విషయేష్వనపాయినీ ।
త్వామనుస్మరతః సా మే హృదయాన్మాఽపసర్పతు ॥
– ఇతి విష్ణుపురాణే (1–20/18, 19)

– ప్రహ్లాదకృతా – శ్రీనరసింహస్తుతిః నామ పారిజాతస్తోత్రరాజమ్

ఆ) శ్రీచైతన్యమహాప్రభువులవారు తన **'శిక్షాష్టకమ్'**లో ఇలా పేర్కొన్నాడు.

శ్లో॥ న ధనం న జనం న సుందరీం
కవితాం వా జగదీశ! కామయే ।
మమ జన్మని జన్మనీశ్వరో
భవతాద్ **భక్తి**రహైతుకీ త్వయి ॥

'ఓ జగదీశ్వర! నాకు ధనము వలదు, సుందరులు వలదు, కవిత్వము వలదు, జన్మజన్మాంతరాల్లో నీయందు అహేతుకమైన భక్తి నెలకొని ఉండుగాక' అని దేవుడిని అర్థించాడు ఈ శ్లోకములో.

'మనకేదో ఆపద కలిగితేనో, అవసరము కలిగితేనో భగవంతుడు గుర్తుకు వస్తాడు. అలా కాకుండా ఆపదకలిగినా, కలగకపోయినా, అవసరము ఏర్పడినా, ఏర్పడకపోయినా భగవంతుడు అనుకోకుండా గుర్తుకురావాలి.'

ఇ) శివమహాపురాణమున 'పరమేశ్వరుడు ప్రత్యక్షమై ఏం కావాలి' అని అడిగినపుడు అగస్త్యమహర్షి అన్న మాటలు చూడండి.

శ్లో॥ శివే భక్తిః శివే భక్తిః శివే భక్తిః భవే భవే ।
సదా భూయాత్ సదా భూయాత్ సదా భూయాత్ సునిశ్చలా ॥

శివే భక్తిః శివే భక్తిః శివే భక్తిః – శివునియందు భక్తి, శివునియందు భక్తి, శివునియందు భక్తి, సదా భూయాత్ సదా భూయాత్ సదా భూయాత్ – ఎప్పుడూ కలుగుగాక, ఎప్పుడూ కలుగుగాక, ఎప్పుడూ కలుగుగాక!, ఎలాంటి భక్తి అంటే సునిశ్చలా – నిశ్చలా అంటే చలించకుండా ఉండి స్థిరమైనది, సునిశ్చలా అంటే బాగా స్థిరమైన భక్తి కావాలి. ఎప్పుడు కావాలి? అంటే నిరతమూ కావాలి. ఈ జన్మ చాలించితే? మరో జన్మ కలిగినా శివభక్తి ఉంటే చాలు అన్నాడు. అందుకే భవే భవే అన్నాడు. భవే భవే అంటే జన్మజన్మలకి అని, ప్రతి జన్మలోను అని.

మనం జ్ఞానమార్గంలో, వేదాంతమార్గములో, మోక్షమార్గములో మాట్లాడే వాళ్ళు ఏమంటారు అంటే జన్మలేకుండా ఉంటే చాలు అంటారు. భక్తుడు ఏమంటాడంటే **'ఏజన్మవచ్చినా, ఏ స్థితిలోనైనా ఉండనీ, నీపై భక్తి ఉంటే చాలు'** అంటాడు – అంటుంది సనాతనహిందూధర్మం.

ఈ) శ్లో॥ రామ! రామ! దయాసింధో! రావణారే! జగత్పతే! ।
త్వత్పాదకమలాసక్తిర్భవేజ్జన్మని జన్మని ॥
– శ్రీరామకర్ణామృతము 3-110

ఓ రామా! రామా! దయాసముద్రుడా! నీ పాదపద్మములయందాసక్తి ప్రతిజన్మమందు నగుగాక.

ఉ) ఇట **'నారదభక్తిసూత్రాలు'** అనుసంధానము చేసుకొనదగును.

ఊ) శ్లో॥ శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనమ్ ।
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్ ॥

భగవత్కథాశ్రవణము, ఈశ్వరమహిమాసంకీర్తనము, భగవన్నామస్మరణ, విష్ణుపాదసేవ, పూజ, నమస్కరించుట, దాసానుదాసుడగుట, స్నేహము, ఆత్మనివేదనము – ఈ తొమ్మిదిన్నీ భక్తిసోపానములుగా చెప్పబడినవి.

ఎ) శ్లో॥ స్వస్వరూపానుసంధ్యాం **భక్తి**రిత్యభిధీయతే ।
స్వాత్మతత్త్వానుసంధానం **భక్తి**రిత్యపరే జగుః ॥
– వివేకచూడామణిః

'నేను' అనుదాని స్వరూపమేమో అవగాహన చేసికొనుటకు చేయు నిరంతర విచారమే **'భక్తి'** యని కొందఱందురు. ఆత్మవస్తువివేకవిచారమే **'భక్తి'** యని మఱికొంద ఱందురు.

ఏ) శ్లో॥ కర్మణా జాయతే భక్తిః, భక్త్యా జ్ఞానం ప్రజాయతే ।
జ్ఞానాత్ ప్రజాయతే ముక్తిః, ఇతి శాస్త్రార్థసంగ్రహః ॥

కర్మలవల్ల భక్తి కలుగుచున్నది, భక్తిమూలమున జ్ఞానము కలుగుచున్నది. జ్ఞానమువల్ల మోక్షము కలుగుచున్నదని శాస్త్రనిర్ణయము.

ఐ) సద్భక్తుని లక్షణాలను శ్రీ యథావాక్కుల అన్నమయ్య తన 'సర్వేశ్వర శతకము' (55)లో ఎలా స్పష్టంగా చెప్పారో చూడండి.

సత్యం బెప్పుడు తప్పఁడేనియు దురాచారుండుగాఁడేని యౌ
చిత్యంబేమఱఁడేని దుర్జనుల గోష్ఠింబొందఁడే భక్తసాం
గత్యంబాదటఁ బాయఁడేని మదనగ్రస్తుండు గాఁడేని నీ
భృత్యుండాతఁడు మూఁడు లోకములలోఁ బూజ్యుండు సర్వేశ్వరా!

'సర్వేశ్వరా! ఎప్పుడూ సత్యం తప్పనివాడూ, దురాచారుడు కానివాడూ, ఔచిత్యాన్ని విస్మరించనివాడూ, దుర్జనసాంగత్యంలో ఉండనివాడూ, భక్తుల సాంగత్యాన్ని ప్రేమతో విడువనివాడూ, కాముకుడు కానివాడూ నీ సేవకుడవుతాడు. అలాంటివాడు ముల్లోకాల్లో పూజ్యుడవుతాడు.'

6

అవతారిక : ఈ శ్లోకమున 'అంత్యసమయమునను నీ పాదద్వయచింతనయే చేయుదు'నని చెప్పుచున్నాడు.

శ్లో॥ దివి వా భువి వా మమాస్తు వాసో
నరకే వా నరకాన్తక! ప్రకామమ్ ।
అవధీరిత-శారదారవిన్దౌ
చరణౌ తే మరణేఽపి చిన్తయామి ॥ 6

పదవిభాగము :

దివి, వా, భువి, వా, మమ + అస్తు, వాసః,
నరకే, వా, నరక + అన్తక! ప్రకామమ్ ।
అవధీరిత - శారద + అరవిందౌ,
చరణౌ, తే, మరణే + అపి, చింతయామి ।

అన్వయక్రమము : నరక + అన్తక! మమ దివి వా భువి వా నరకే వా ప్రకామ్యమ్ వాసః అస్తు. అవధీరిత - శారద + అరవిందౌ తే చరణౌ మరణే + అపి చింతయామి.

ప్రతిపదార్థము :

నరక + అన్తక! = నరకుడనే పేరుగల అసురుని సంహరించినవాడా!
మమ = నాకు,
దివి వా = దేవలోకమునందైననూ,
భువి వా = భూలోకమునందైననూ,
నరకే వా = నరకమునందైననూ
ప్రకామమ్ = నీ కిష్టమైన తీరుగ
వాసః = నివాసము
అస్తు = ఉండును గాక.
అవధీరిత – శారదారవిందౌ = శరదృతువునందలి తామరపుష్పాలను త్రోసిపుచ్చజాలిన,
తే = నీయొక్క
చరణౌ = పాదములను
మరణే + అపి = అంతిమగడియలయందు కూడ
చింతయామి = ధ్యానించుచుందును.

తాత్పర్యము : 'నరకుడు' అనే పేరుగల అసురుని సంహరించినవాడా! నాకు దేవలోకము నందైననూ, భూలోకమునందైననూ, నరకమునందైననూ నీకిష్టమైన తీరుగ నివాస ముండును గాక. శరదృతువునందలి తామరపుష్పాలను త్రోసిపుచ్చజాలిన నీయొక్క పాదములను అంతిమగడియలయందు కూడ ధ్యానించుచుందును ఓ స్వామీ.

పాఠాంతరాలు : 1. చిన్తయామి – చిన్తయేయమ్.

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. నరకాన్తక! – **హే నరకాంతక!** – హే నరకాన్తకౌ – హే నరకాన్తకాఃఅకారాన్తఃపుంలిఙ్గ, నరకాన్తకశబ్దఃసం.ప్ర.ఏ; 2. దివి – **దివి** – దివోఃద్యుషువకారాన్తఃనిత్యస్త్రీలిఙ్గఃదివ్శబ్దఃస.ఏ; 3. భువి – **భువి** – భువోఃభ్యుషువకారాన్తఃస్త్రీలిఙ్గఃభువ్శబ్దఃస.ఏ; 4. నరకే – **నరకే** – నరకయోఃనరకేషుఅకారాన్తఃపుంలిఙ్గఃనరకశబ్దఃస.ఏ; 5. వాసఃవస్ ఘఞ్ (వాస్ అచ్) – **వాసః** – వాసౌ – వాసాఃఅకారాన్తఃపుంలిఙ్గఃవాసశబ్దఃప్ర.ఏ; 6. ప్రకామమ్ – (ప్ర కమ్ ణ్వుల్) అవ్యయము;

7. ...అరవిందౌ – ...అరవిందమ్ – **...అరవిందౌ** – ...అరవిందాన్, అకారాన్తఃౖ, పుంలిఙ్గఃౖ, ...అరవిందశబ్దఃౖ, ద్వి.ద్వి; 8. చరణౌ – చరణమ్ – **చరణౌ** – చరణాన్, అకారాన్తఃౖ, పుంలిఙ్గఃౖ, చరణశబ్దఃౖ, ద్వి.ద్వి; 9. మరణే – **మరణే** – మరణయోఃౖ – మరణేషు, అకారాన్తఃౖ, నపుం., మరణశబ్దఃౖ, స.ఏ; 10. చింతయేయమ్ – చురాది – చితి (చిన్త్) స్మృత్యామ్ (చింతించుట) వి.లిఙ్, ఉ.ఏ., అకర్మకమ్, సేట్, పరస్మైపదీ.

క్రియాదర్శము : చింతయేయమ్ – వి.లిఙ్. ఉ.ఏ.

చిన్తయేత్	చిన్తయేతామ్	చిన్తయేయుఃౖ
చిన్తయేఃౖ	చిన్తయేతమ్	చిన్తయేత
చిన్తయేయమ్	చిన్తయేవ	చిన్తయేమ

ఛందస్సు : మాలాభారిణీ

లక్షణము : 'విషమే ససజా యదా గురు చేత్ ।
సభరా యేనతు **మాలాభారిణీ**యమ్ ।' – ఛందోమంజరీ

శ్లోకపాదము / గణవిభజన అర్ధసమవృత్తమ్

1. ది వి వా భు వి వా మా మా స్తు వా సో – ప్రథమపాదం (11 అక్షరాలు)
I I U I I U I U I ససజగగ
స స జ గ గ

2. న ర కే వా న ర కాం త క ప్ర కా మమ్ – ద్వితీయపాదం (12 అక్షరాలు)
I I U U I I U I U I U U సభరయ
స భ ర య

పదాదర్శము :

చింతయామి : ఈ శ్లోకమున చింతయేయమ్ అను పదమునకు చింతయామి అను పదము పాఠాంతరముగ చెప్పబడినది.

అ) చితి (చిన్త్) స్మృత్యామ్ చింతించుట, అకర్మకమ్, సేట్, చురాది, లట్, ఉ.ఏ

ఆ) **'జయచంద్రచామరాజవడయార్'** మైసూర్ మహారాజావారిచే చేయబడిన ఈ కృతిని చూడుడు. తొలుత వారిచే తెలుగుభాషయందు చేయబడినది.

పల్లవి: **చింతయామి** జగదంబ చాముణ్డాంబ
చిత్తరంజన దివ్యకాన్తి చిప్రభ
(చింతయామి)

అ.ప.: చిరామ్రిత వర్ష నయనాం హర్శవర్మదం
చంద్రప్రభ సమ మందహాసవదనామ్
(చింతయామి)

చ : తత్వప్రకాశక కరకరూప మ్రహ్మాత్మిక
జ్ఞానతీర్థ జ్యోతిస్వరూప
తుంబురు నారదాది సేవిత చరణారవింద తాన
లయ మూర్చనయుత హిందోళప్రీతమ్
(చింతయామి)

ఇ) శ్లో॥ చింతయామి హరిరేవ సంతతం
	తన్వే	తనువహే/తన్వహే	తనుమహే / తన్మహే

ఛందస్సు : 1. అతిధృతి, 2. **శార్దూలవిక్రీడితమ్.** 11వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : నిర్వాణమ్

అ) నిర్వాణమ్. క్లీ. నిర్ + వా గతౌ + క్త, తస్య నః । అపవర్గః

ఆ) శ్లో॥ కైవల్యం **నిర్వాణం** నిశ్రేయసమమృతమక్షరం (బ్రహ్మ) ।
అపునర్భవోఽపవర్గో ముక్తిర్మోక్షో మహానందః ॥
అని **హలాయుధకోశము** 11 నామములను పేర్కొన్నది.

'ముక్తాశ్రయం యర్హి నిర్విషయం విరక్తం **నిర్వాణ**మృచ్ఛతి
మనః సహసా యథార్చిః ॥ ఇతి భాగవతే 3/28/35.
విష్ణుః అనే అర్థములో మహాభారతశ్లోకాన్ని ఉటంకించింది.

శ్లో॥ త్రిసామా సామగః సామ ।
నిర్వాణం భేషజం భిషక్ ॥ 13/149/75

ఇ) **'శ్రీమచ్ఛంకరాచార్యకృత నిర్వాణషట్కమ్'**ను ఇట అనుసంధానము చేసుకుందురు గాక!

శ్లో॥ మనోబుద్ధ్యహంకారచిత్తాని నాహం
న చ శ్రోత్రజిహ్వే న చ ఘ్రాణనేత్రే ।
న చ వ్యోమ భూమిర్న తేజో న వాయు -
శ్చిదానందరూపః **శివోఽహం శివోఽహమ్** ॥ 1

శ్లో॥ న చ ప్రాణసంజ్ఞో న వై పంచవాయుః
న వా సప్తధాతుర్న వా పంచకోశః ।
న వాక్పాణిపాదౌ న చోపస్థపాయూ
చిదానందరూపః **శివోఽహం శివోఽహమ్** ॥ 2

శ్లో॥ న మే ద్వేషరాగౌ న మే లోకమోహౌ
మదో నైవ మే నైవ మాత్సర్యభావః ।
న ధర్మో న చార్థో న కామో న మోక్ష-
శ్చిదానందరూపః **శివోఽహం శివోఽహమ్** ॥ 3

శ్లో॥ న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం
న మంత్రో న తీర్థం న వేదా న యజ్ఞాః ।
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
చిదానందరూపః **శివోఽహం శివోఽహమ్** ॥ 4

శ్లో॥ న మృత్యుర్న శంకా న మే జాతిభేదః
పితా నైవ మే నైవ మాతా న జన్మః ।
న బంధుర్న మిత్రం గురుర్నైవ శిష్య -
శ్చిదానందరూపః **శివోఽహం శివోఽహమ్** ॥ 5

శ్లో॥ అహం నిర్వికల్పో నిరాకారరూపో
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేంద్రియాణామ్ ।
న చాసంగతం నైవ ముక్తిర్న మేయ-
శ్చిదానందరూపః **శివోఽహం శివోఽహమ్** ॥ 6

– ఇతి శ్రీమచ్ఛంకరాచార్యకృత నిర్వాణషట్కమ్

'ఆనందడోలికల్లో తేలియాడటమే'

ఉ) ఇట ఋగ్వేదానికి సంబంధించినదగు 'నిర్వాణోపనిషత్తు'ను అనుసంధానము చేసుకొనదగును.

18

అవతారిక : 'ఓన్నమో నారాయణాయ' అను అష్టాక్షరీ మహామంత్రమును పదే పదే వల్లింపుడని ఈ శ్లోకమున శ్రీకులశేఖరులు పలుకుచున్నారు.

శ్లో॥ హే మర్త్యాః! పరమం హితం శృణుత వో వక్ష్యామి సంక్షేపతః
సంసారార్ణవమాపదూర్మిబహులం సమ్యక్ప్రవిశ్య స్థితాః ।

నానాజ్ఞానమపాస్య చేతసి నమో నారాయణాయేత్యముం
మన్త్రం సప్రణవం ప్రణామసహితం ప్రావర్తయధ్వం ముహుః ॥ 18

పదవిభాగము :

హే మర్త్యాః!, పరమమ్, హితమ్, శృణుత, వః, వక్ష్యామి, సంక్షేపతః
సంసార+ఆర్ణవమ్, ఆపత్+ఊర్మి-బహులమ్, సమ్యక్, ప్రవిశ్య, స్థితాః ।
నానా-జ్ఞానమ్, అపాస్య, చేతసి, నమః, నారాయణాయ, ఇతి+అముమ్,
మన్త్రమ్, స-ప్రణవమ్, ప్రణామసహితమ్, ప్రావర్తయధ్వమ్, ముహుః ।

అన్వయక్రమము : హే మర్త్యాః! వః పరమం హితం సంక్షేపతః వక్ష్యామి. శృణుత. ఆపత్ + ఊర్మి-బహులం సంసార + అర్ణవం సమ్యక్ ప్రవిశ్య స్థితాః నానా-జ్ఞానమ్ అపాస్య చేతసి **'నమో నారాయణాయ'** ఇతి అముం మంత్రం స-ప్రణవం ప్రణామసహితం ముహుః ప్రావర్తయధ్వమ్.

ప్రతిపదార్థము :

హే మర్త్యాః! = ఓ నరులారా!,
వః = మీకు,
పరమమ్ = ఉత్తమమైన,
హితమ్ = మేలును గూర్చి,
సంక్షేపతః = సంగ్రహముగ,
వక్ష్యామి = చెప్పబోవుచున్నాను.
శృణుత = వినుడు.
ఆపదూర్మి-బహులమ్ = ఆపదలనెడు యలలతో నిండినదగు
సంసార-అర్ణవమ్ = సంసారమనెడు సాగరమును,
సమ్యక్ ప్రవిశ్య = బెఱుకులేకుండా ప్రవేశించి,
స్థితాః = ఉన్న మీరు,
నానా-జ్ఞానమ్ = నానావిధములైన జ్ఞానమును,
అపాస్య = విడచి,
చేతసి = మనస్సునందు,
స-ప్రణవమ్ = 'ఓం'కారముతో కూడిన

'నమో నారాయణాయ' ఇతి = 'నమో నారాయణాయ' అనే,
అముమ్ మంత్రమ్ = ఈ మంత్రమును
ప్రణామసహితమ్ = నమస్కారపూర్వకముగ
ముహుః = పదే పదే
ప్రావర్తయధ్వమ్ = ఆవృత్తి చేయుడు.

తాత్పర్యము : ఓ నరులారా! మీకు ఉత్తమమైన మేలును గూర్చి సంగ్రహముగ చెప్ప బోవుచున్నాను. వినుడు. ఆపదలనెడు అలలతో నిండినదగు సంసార సాగరమును బెఱుకు లేకుండా ప్రవేశించి ఉన్న మీరు నానావిధములైన జ్ఞానమును విడచి, మనస్సు నందు **'ఓం'** కారముతో కూడిన **'నమో నారాయణాయ'** అనే మంత్రమును నమస్కార పూర్వకముగ పదే పదే ఆవృత్తి చేయుడు.

పాఠాంతరాలు :

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. పరమమ్ – **పరమమ్** – పరమౌ – పరమాన్, అకారాన్తః, పుంలిఙ్గః, పరమశబ్దః, ద్వి.ఏ; 2. హితమ్ – **హితమ్** – హితౌ – హితాన్, అకారాన్తః, పుంలిఙ్గః, హితశబ్దః, ద్వి.ఏ; 3. సంక్షేపతః – తసిల్ ప్రత్యయాన్తము – అవ్యయము; 4. వక్ష్యామి – వచ్ పరిభాషణే, అదాది, అకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లృట్, ప్ర.ఏ; 5. సంసారార్ణవమ్ – **సంసారార్ణవమ్** – సంసారార్ణవౌ – సంసారార్ణవాన్, అకారాన్తః, పుంలిఙ్గః, సంసారార్ణవశబ్దః, ద్వి.ఏ; 6. సమ్యక్ – చకారాన్త నపుంసకలిఙ్గః, 'సత్యవాక్' అవ్యయముగ సముదయః; 7. ప్రవిశ్య – ల్యబన్తము – అవ్యయము; 8. స్థితాః – స్థితః – స్థితౌ – **స్థితాః**, అకారాన్తః, పుంలిఙ్గః, స్థితశబ్దః, ప్ర.బ; 9. నానాజ్ఞానమ్ – **జ్ఞానమ్** – జ్ఞానే – జ్ఞానాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, జ్ఞానశబ్దః, ద్వి.ఏ; 10. అపాస్య (అప అస్ ల్యప్) అవ్యయము. 'వద సత్యమపాస్య పక్షపాతం యది జాతి కుసుమానుకారి పుష్పమ్' – ఉద్ధృట; 11. అముమ్ – **అముమ్** – అమూ – అమూన్, సకారాన్తః, పుంలిఙ్గః, అదశ్శబ్దః, ద్వి.ఏ; 12. మంత్రమ్ – **మంత్రమ్** – మంత్రౌ – మంత్రాన్, అకారాన్తః, పుంలిఙ్గః, మంత్రశబ్దః, ద్వి.ఏ; 13. ప్రణామసహితమ్ – **సహితమ్** – సహితౌ – సహితాన్, అకారాన్తః, పుంలిఙ్గః, సహితశబ్దః, ద్వి.ఏ; 14. ముహుః – అసకృదర్థః – (ముహ్ ఉసి) అవ్యయము; 15. ప్రావర్తయధ్వమ్ – ప్ర+అవర్తయధ్వమ్ – వృతు (వృత్) వర్తనే (ఉండుట), భ్వాది, అకర్మకమ్, సేట్, ఆత్మనేపదీ, లఙ్, మ.బ., ణిజన్తమ్.

క్రియాదర్శము : అవర్తయధ్వమ్

అవర్తయత	అవర్తయేతామ్	అవర్తయన్త
అవర్తయథాః	అవర్తయేథామ్	**అవర్తయధ్వమ్**
అవర్తయే	అవర్తయావహి	అవర్తయామహి

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితమ్, 11వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : అ) 'ఓన్నమో నారాయణాయ' – అష్టాక్షరీమహామంత్రమిదియే. 'సమతామూర్తి' యైన **'శ్రీరామానుజాచార్యుల'**వారిచే పరిపూర్ణముగ విశ్వవ్యాప్తము చేయబడి జీవాజీవుల్లో అణువణువునా చైతన్యాన్ని నింపిన మహామంత్రమిదియే.

'శ్రీమన్నారాయణాష్టాక్షరీస్తుతిః'

ఓం ఓం నమః ప్రణవార్థార్థస్థూలసూక్ష్మక్షరాక్షర–
వ్యక్తావ్యక్తకలాతీత **ఓం**కారాయ నమో నమః ॥ 1

న నమో దేవాదిదేవాయ దేహసంచారహేతవే ।
దైత్యసంఘవినాశాయ **న**కారాయ నమో నమః ॥ 2

మో మోహనం విశ్వరూపఞ్చ శిష్టాచారసుపోషితమ్ ।
మోహవిధ్వంసకం వందే **మో**కారాయ నమో నమః ॥ 3

నా నారాయణాయ నవ్యాయ నరసింహాయ నామినే ।
నాదాయ నాదినే తుభ్యం **నా**కారాయ నమో నమః ॥ 4

రా రామచంద్రం రఘుపతిం పిత్రాజ్ఞాపరిపాలకమ్ ।
కౌసల్యాతనయం వందే **రా**కారాయ నమో నమః ॥ 5

య యజ్ఞాయ యజ్ఞగమ్యాయ యజ్ఞరక్షాకరాయ చ ।
యజ్ఞాంగరూపిణే తుభ్యం **య**కారాయ నమో నమః ॥ 6

ణా ణాకారం లోకవిఖ్యాతం నానాజన్మఫలప్రదమ్ ।
నానాభీష్టప్రదం వందే **ణా**కారాయ నమో నమః ॥ 7

య యజ్ఞకర్త్రే యజ్ఞభర్త్రే యజ్ఞరూపాయ తే నమః ।
సుజ్ఞానగోచరాయాస్తు **య**కారాయ నమో నమః ॥ 8 ❋

ఆ) ఇట శ్రీమేల్పత్తూర్ నారాయణభట్టతిరి విరచితమైన **'శ్రీమన్నారాయణీయమ్'**ను అనుసంధానము చేసుకుందురుగాక. ఇంకను అథర్వణరహస్యాంతర్గత **'నారాయణ హృదయమ్'**ను మనము మన అణువణువునా నింపుకొందుముగాక.

19

అవతారిక : ఈ శ్లోకమున 'భగవన్మహిమకు అవధి లేద'ను చున్నారు శ్రీ కులశేఖరాళ్వార్లు.

శ్లో॥ పృథ్వీ రేణురణుఃు, పయాంసి కణికాఃు, ఫల్గుఃు స్ఫులిఙ్గో లఘు-
స్తేజో, నిశ్శ్వసనం మరుత్తనుతరం, రన్ధ్రం సుసూక్ష్మం నభఃు ।
క్షుద్రా రుద్రపితామహప్రభృతయఃు కీటాస్సమస్తాస్సురా(ఃు)
దృష్టే యత్ర స తావకో విజయతే భూమాఽవధూతావధిఃు ॥ 19

పదవిభాగము :

పృథ్వీ, రేణుఃు, అణుఃు, పయాంసి, కణికాఃు, ఫల్గుఃు, స్ఫులిఙ్గఃు, లఘుఃు,
తేజఃు, నిశ్శ్వసనమ్, మరుత్, తనుతరమ్, రంధ్రమ్, సుసూక్ష్మమ్, నభఃు ।
క్షుద్రాఃు, రుద్ర-పితామహ-ప్రభృతయఃు కీటాఃు, సమస్తాఃు, సురాఃు,
దృష్టే, యత్ర, సఃు, తావకఃు, విజయతే, భూమా, అవధూత + అవధిఃు ।

అన్వయక్రమము : యత్ర దృష్టే (సతి) పృథ్వీ అణుఃు రేణుఃు, పయాంసి, కణికాఃు, తేజఃు ఫల్గుఃు లఘుఃు, స్ఫులిఙ్గఃు మరుత్ తనుతరమ్ నిశ్శ్వసనమ్, నభఃు సుసూక్ష్మమ్ రంధ్రమ్, రుద్ర-పితామహ-ప్రభృతయఃు సమస్తాఃు సురాఃు క్షుద్రాఃు కీటాఃు, సఃు తావకఃు అవధూతావధిఃు భూమా విజయతే.

ప్రతిపదార్థము :

యత్ర = ఏ నీ మహిమ, (యస్మిన్, ఆకృతిఃు, అవ్యయతద్ధిత[ప్రత్యయఃు)
దృష్టే (సతి) = చూడబడినదగుచుండగా,
పృథ్వీ = భూమి,
అణుఃు = చిన్నదగు,
రేణుఃు = కణముగానో;

పయాంసి = సమస్తజలాలు,
కణికాః = చిన్నచిన్న తుంపురులుగానో,
తేజః = అగ్ని,
ఫల్గుః = నీరసమైన,
లఘుః = అత్యల్పమైన,
స్థూలింగః = మిణుగురులుగానో;
మరుత్ = వాయువు,
తనుతరమ్ = మిక్కిలి సన్నదైన,
నిశ్శ్వసనమ్ = నిట్టూర్పుగానో;
నభః = ఆకాశము,
సుసూక్ష్మమ్ = మిక్కిలి చిన్నదైన,
రంధ్రమ్ = రంధ్రముగానో;
రుద్ర-పితామహ-ప్రభృతయః = రుద్రుడు, బ్రహ్మ మొదలగు,
సమస్తాస్సురాః = సమస్తదేవతలు,
క్షుద్రాః = క్షుద్రములైన,
కీటాః = కీటకములుగానో;
సః = అటువంటి
తావకః = నీయొక్క
భూమా = మహిమ
అవధూత + అవధిః = అవధిలేనిదై,
వి-జయతే = సర్వోత్కృష్టమై విరాజిల్లుచున్నది.

తాత్పర్యము : ఏ నీ మహిమ చూచినపుడు భూమి చిన్న కణముగానో, సమస్తజలరాశులు తుంపురులుగానో, అగ్ని నీరసమైన అత్యల్పమైన మిణుగురుగానో, వాయువు మిక్కిలి సన్నని నిట్టూర్పుగానో, ఆకాశము మిక్కిలి చిన్నదైన రంధ్రముగానో; రుద్రుడు బ్రహ్మ మొదలగు సమస్త దేవతలు క్షుద్రములైన కీటకములుగానో, (కనిపించుదురో), అటువంటి నీ మహిమ అవధిలేనిదై సర్వోత్కృష్టమై విరాజిల్లుచున్నది.

పాఠాంతరాలు : 1. తావకః - తారకః, 2. భూమావధూతావధిః - శ్రీపాదధూళీకణః, 3. లఘుః - (2) నలః

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. యత్ర – యస్మిన్నిత్యర్థే – అవ్యయము; 2. దృష్టే – **దృష్టే** – దృష్టయోః – దృష్టేషు, అకారాన్తః పుంలిఙ్గః, దృష్టశబ్దః, స.ఏ; 3. పృథ్వీ – **పృథ్వీ** – పృథ్వ్యౌ – పృథ్వ్యః, ఈకారాన్తః, స్త్రీలిఙ్గః, పృథ్వీశబ్దః, ప్ర.ఏ; 4. అణుః – **అణుః** – అణూ – అణవః, ఉకారాన్తః, పుంలిఙ్గః, అణుశబ్దః, ప్ర.ఏ; 5. రేణుః – **రేణుః** – రేణూ – రేణవః, ఉకారాన్తః, పుంలిఙ్గః, రేణుశబ్దః, ప్ర.ఏ; 6. పయాంసి – పయః – పయసీ – **పయాంసి**, సకారాన్తః, క్లిబలిఙ్గః, పయస్‌శబ్దః, ప్ర.బ; 7. కణికాః – కణికః – కణికౌ – **కణికాః**, అకారాన్తః, పుంలిఙ్గః, కణికశబ్దః, ప్ర.బ; 8. తేజః – **తేజః** – తేజసీ – తేజాంసి, సకారాన్తః, క్లిబలిఙ్గః, తేజస్‌శబ్దః, ప్ర.ఏ; 9. ఫల్గుః – **ఫల్గుః** – ఫల్గూ – ఫల్గవః, ఉకారాన్తః, పుంలిఙ్గః, ఫల్గుశబ్దః, ప్ర.ఏ; 10. లఘుః – **లఘుః** – లఘూ – లఘవః, ఉకారాన్తః, పుంలిఙ్గః, ఫల్గుశబ్దః, ప్ర.ఏ; 11. స్ఖలింగః – **స్ఖలిఙ్గః** – స్ఖలిఙ్గౌ – స్ఖలింగాః, అకారాన్తః, పుంలిఙ్గః, స్ఖలిఙ్గశబ్దః, ప్ర.ఏ; 12. మరుత్ – **మరుత్** – మరుతౌ – మరుతః, తకారాన్తః, పుంలిఙ్గః, మరుచ్ఛబ్దః, ప్ర.ఏ; 13. నిశ్శ్వసనమ్ (బహిర్ముఖశ్వాసః) – (నిర్ శ్వస్ ల్యుట్) – **నిశ్శ్వసనమ్** – నిశ్శ్వసనే – నిశ్శ్వసనాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, నిశ్శ్వసనశబ్దః, ప్ర.ఏ; 14. నభః (దహ్యతే మేఘైః నహ్ అసున్) – **నభః** – నభసీ – నభాంసి, సకారాన్తః, నపుంసకలిఙ్గః, నభస్‌శబ్దః, ప్ర.ఏ; 15. రంధ్రమ్ – **రంధ్రమ్** – రంధ్రే – రంధ్రాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, రంధ్రశబ్దః, ప్ర.ఏ; 16. సురాః – సురః – సురౌ – **సురాః**, అకారాన్తః, పుంలిఙ్గః, సురశబ్దః, ప్ర.బ; 17. భూమా (అ) **భూమా** – భూమానౌ – భూమానః, నకారాన్తః, స్త్రీలిఙ్గః, 'భూమన్' శబ్దః, (సీమన్ శబ్దవత్), ప్ర.ఏ, బహుః స్వార్థే ఇమనిచ్. త్రి. భూమా–భూమా–భూమన్; 18. విజయతే – **జి జయే** – అకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, భ్వాది, లట్, ప్ర.ఏ.

క్రియాదర్శము : విపరాభ్యాం జేః (1-3-19) – విపరాపూర్వాజ్జయతేర్ధాతోర్**ఆత్మనేపదం** భవతి। విజయతే। పరాజయతే।

విజయతే	విజయేతే	విజయన్తే
విజయసే	విజయేథే	విజయధ్వే
విజయే	విజయావహే	విజయామహే

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితము, 11వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : భూమా – 17(ఆ). భూమన్ – **బహోర్భవః** బహు ఇమానిచ్, ఇలోపే భ్వాదేశః, పుం.భూమా.

అ) "యో వై **భూమా** తత్సుఖమ్ నాల్పే సుఖమస్తి । – శ్రుతిః. ఛా.ఉ. 7-23-1

ఇట బ్రహ్మన్, the Supreme Bening అనే అర్థములో.

శ్లో॥ ఓం నమో భగవతే ఆకూపారాయ సర్వసత్త్వగుణవిశేషణానుపలక్షిత స్థానాయ నమో వర్షిణే నమో **భూమ్నే** నమో నమోఽవస్థానాయ నమస్తే – భాగవతే 5-18-30

అట్లే "యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి, నాన్యద్విజానాతి స **భూమా.** – ఛా. 7-24-1

ఆ) **భూమ్నా** రసానాం గహనాః ప్రయోగాః – మాలతీమాధవం. 1-4

సంసూయేవ సుఖాని చేతసి పరం **భూమానాం** ఆతన్వతే । – 5-9
ఇట A great quality అనే అర్థములో.

యత్ర నాన్యద్ విజానాతి స **భూమా** ।
ఏది తనకంటె భిన్నమైన వస్తువున్నదని తెలిసికొనదో అది **'భూమా'**యని పేరు.

20

అవతారిక : 'భగవన్నామస్మరణమే' మాకు నిరతము జీవనమగుగాక అని ఈ శ్లోకమున చెప్పబడుచున్నది.

శ్లో॥ బద్ధేనాఞ్జలినా నతేన శిరసా గాత్రైస్సరోమోద్గమైః
కణ్ఠేన స్వరగద్గదేన నయనేనోద్గీర్ణబాష్పామ్బునా ।
నిత్యం త్వచ్చరణారవిన్దయుగలధ్యానామృతాస్వాదినా –
మస్మాకం సరసీరుహాక్ష! సతతం సమ్పద్యతాం జీవితమ్ ॥ 20

పదవిభాగము :

బద్ధేన, అఞ్జలినా, నతేన, శిరసా, గాత్రైః, స-రోమోద్గమైః,
కణ్ఠేన, స్వర-గద్గదేన, నయనేన, ఉద్గీర్ణ – బాష్ప + అమ్బునా ।

నిత్యం, త్వత్+చరణ+అరవిన్ద-యుగల-ధ్యాన+అమృత+ఆస్వాదినామ్
అస్మాకమ్, సరసీ-రుహ + అక్ష!, సతతమ్, సమ్+పద్యతామ్, జీవితమ్ ।

అన్వయక్రమము : (హే) సరసీ-రుహ + అక్ష! నిత్యమ్ బద్ధేన అంజలినా నతేన శిరసా స-రోమోద్గమైః గాత్రైః స్వరగద్గేన కణ్ఠేన ఉద్గీర్ణబాష్పాంబునా నయనేన త్వచ్చరణారవింద యుగలధ్యానామృత + ఆస్వాదినామ్ అస్మాకం జీవితం సతతం సంపద్యతామ్ ।

ప్రతిపదార్థము :

(హే) సరసీ-రుహ + అక్ష! = ఓ కమలములవంటి కన్నులు గలవాడా!
నిత్యమ్ = ఎల్లప్పుడు,
బద్ధేన = ముకులితమైన,
అంజలినా = అంజలితోను,
నతేన = వంచబడిన,
శిరసా = శిరస్సుతోను,
స-రోమోద్గమైః = గగుర్పాటుతో కూడిన,
గాత్రై = శరీరావయవాలతోను,
స్వరగద్గదేన = కంపించు స్వరముగల,
కంఠేన = కంఠముతోను,
ఉద్గీర్ణ-బాష్పాంబునా = వెలిక్రక్కు బాష్పాంబువులుగల,
నయనేన = కన్నులతోను,
త్వత్ + చరణ ... ఆస్వాదినామ్ = నీ పాదారవిందయుగలమును
ధ్యానించుటనెడు అమృతమును ఆస్వాదించు,
అస్మాకమ్ = మాయొక్క,
జీవితమ్ = జీవితము,
సతతమ్ = ఎల్లప్పుడు,
సంపద్యతామ్ = సంపూర్ణమైనదగుగాక.

తాత్పర్యము : ఓ కమలాక్షా! ఎల్లప్పుడు ముకులితమైన అంజలితోను, వంచబడిన శిరస్సుతోను, గగుర్పాటుతో కూడిన శరీరావయవములతోను, కంపించు స్వరముగల కంఠముతోను, వెలిక్రక్కు బాష్పాంబువులుగల కన్నులతోను, నీ పాదారవిందయుగలమును

ధ్యానించుటనెడు అమృతమును ఆస్వాదించు మాయొక్క జీవితము ఎల్లప్పుడు సంపూర్ణ మైనదగుగాక.

పాఠాంతరాలు :

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. (హే) సరసీరుహాక్ష! – **(హే) సరసీరుహాక్ష!** – హే సరసీరుహాక్షే! – హే సరసీరుహాక్షాణి, అకారాన్తః, నపుంసకలిఙ్గః, అక్షశబ్దః, సం.ప్ర.ఏ; 2. అంజలినా – **అంజలినా** – అంజలిభ్యామ్ – అంజలిభిః, ఇకారాన్తః, పుంలిఙ్గః, అంజలిశబ్దః, తృ.ఏ; 3. శిరసా – **శిరసా** – శిరోభ్యామ్ – శిరోభిః, సకారాన్తః నపుంసకలిఙ్గః, శిరస్ శబ్దః, తృ.ఏ; 4. గాత్రైః – గాత్రేన – గాత్రాభ్యామ్ – **గాత్రైః**, అకారాన్తః, నపుంసకలిఙ్గః, గాత్రశబ్దః, తృ.బ; 5. కంఠేన – **కంఠేన** – కంఠాభ్యామ్ – కంఠైః, అకారాన్తః, పుంలిఙ్గః, కణ్ఠశబ్దః, తృ.ఏ; 6. నయనేన – **నయనేన** – నయనాభ్యామ్ – నయనైః, అకారాన్తః, పుంలిఙ్గః, నయనశబ్దః, తృ.ఏ; 7. అస్మాకమ్ – మమ/మే – ఆవయోః/నౌ – **అస్మాకమ్**/నః, దకారాన్తః, పుంలిఙ్గః, అస్మచ్ఛబ్దః, ష.బ; 8. జీవితమ్ (అసుధారణమ్) – **జీవితమ్** – జీవితే – జీవితాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, జీవితశబ్దః, ప్ర.ఏ; 9. సంపద్యతామ్ – పద (పద్ఙ్) గతౌ (నడుచుట, వెళ్లుట), దివాది, సకర్మకమ్, అనిట్, ఆత్మనేపదీ, లోట్, సమ్–ఉపసర్గ.

క్రియాదర్శము : సంపద్యతామ్ – లోట్, ప్ర.ఏ.

సంపద్యతామ్	**సంపద్యతామ్**	సంపద్యేతామ్	సంపద్యన్తామ్
	సంపద్యస్వ	సంపద్యేథామ్	సంపద్యధ్వమ్
	సంపద్యై	సంపద్యావహై	సంపద్యామహై

ఛందస్సు : 1. అతిధృతి, 2. **శార్దూలవిక్రీడితం,** 11వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : 'త్వచ్చరణారవిన్దయుగలధ్యానామృతాస్వాదినామ్'

"భగవంతుని శ్రీచరణాలలోని ధ్యానం – అమృతంవలె భోగ్యమై ఉన్నదని" భావం. ధ్యానం భోగ్యమైనపుడు ఆ ధ్యానానికి విషయమైన శ్రీచరణాలకు కూడా భోగ్యత్వం అర్థాత్ సిద్ధం. 'ధ్యానస్య భోగ్యత్వే విషయభూతరచణస్యాపి భోగత్వమర్థాత్ సిద్ధమ్'. ధ్యాన విషయానికి భోగ్యత లేకపోతే దాని ధ్యానానికి భోగ్యత్వం రాదు కదా! 'సర్వస్యా–

ప్రియత్వాదేవ హి తత్ జ్ఞానస్యాప్రియత్వమ్' సర్పం అప్రియం కనుకనే దాని జ్ఞానం కూడా అప్రియమై ఉంటుంది. ఇంతేకాక అరవిందదృష్టాంతాలవల్ల భోగ్యత్వం సిద్ధం. సర్వరసః అని సర్వాదయనం రస్యమై ఉన్నా, భోగ్యతావిషయంలో అమృతానికి మించిన వస్తువు ఇంకొకటి లేనందున ధ్యానాన్ని అమృతంగా చెప్పటం జరిగింది. శ్రీచరణాల ధ్యానాన్ని గమనించి చూస్తే అమృతం కూడా చేదుగా తోస్తుందిగదా!

"తల్లికి అనేక అంగాలున్నా, బిడ్డలకు స్తనయుగళంలో దృష్టిపడేటట్లే, ధ్యానించేవారికి స్వామి శ్రీచరణాలలోనే దృష్టి పడుతుంది." అని అంటారు పూజ్యులు, విశిష్టాద్వైత సిద్ధాన్త ప్రవర్తకులు **డా॥ ఈ.ఏ.శింగరాచార్యవర్యులు.**

శ్రీరాముని పాదపద్మములందే నిరతము ధ్యాననిమగ్నుడైన భరతుని అవ్యాజధ్యానమును ఇట అనుసంధానము చేసుకుందురుగాక. పాదుకాసహస్రము నందు దృష్టిని పెట్టుదురుగాక.

21

అవతారిక : పరాత్పరుని పరిపరివిధములుగ సంబోధిస్తూ 'నిన్ను తప్ప అన్యమెఱుగను, నన్ను రక్షించు' అంటూ ఆర్తితో పలుకుతున్న శ్రీ కులశేఖరులు ఈ శ్లోకమున 'శరణాగతి' చేయుచున్నారు.

శ్లో॥ హే గోపాలక! హే కృపాజలనిధే! హే సిన్ధుకన్యాపతే!
హే కంసాన్తక! హే గజేన్ద్రకరుణాపారీణ! హే మాధవ! ।
హే రామానుజ! హే జగత్త్రయగురో! హే పుణ్డరీకాక్ష! మాం
హే గోపీజననాథ! పాలయ పరం జానామి న త్వాం వినా ॥

పదవిభాగము :

హే గోపాలక!, హే కృపా-జలనిధే!, హే సిన్ధుకన్యా-పతే!
హే కంస+అన్తక!, హే గజేంద్ర-కరుణా-పారీణ, హే మాధవ!
హే రామ+అనుజ!, హే జగత్+త్రయ-గురో!, హే పుండరీక+అక్ష!, మామ్
హే గోపీజన-నాథ! పాలయ పరం జానామి న త్వాం వినా ॥

అన్వయక్రమము : హే గోపాలక! .... హే గోపీజననాథ! మాం పాలయ పరం జానామి న త్వాం వినా.

ప్రతిపదార్థము :

హే గోపాలక! = ఓ గోపాలకా!,
హే కృపా–జలనిధే! = ఓ కరుణాసాగరా!
హే సింధుకన్యా–పతే! = ఓ సాగరకన్యకాపతీ!,
హే కంస+అన్తక! = ఓ కంసుని సంహరించినవాడా!
హే గజేంద్ర–కరుణా–పారీణ! = గజేంద్రుని కరుణతో రక్షించినవాడా!,
హే మాధవ! = ఓ మాధవా! ఓ లక్ష్మీదేవికి భర్తయైనవాడా!,
హే రామ + అనుజ! = ఓ బలరాముని కి తమ్ముడైన వాడా!,
హే జగత్ + త్రయ–గురో! = ఓ త్రిభువ గురూ!
హే పుండరీక + అక్ష! = ఓ తెల్లదామరలవంటి నేత్రములుగలవాడా!,
హే గోపీజననాథ! = ఓ గోపికాజనవల్లభుడా!
మామ్ + పాలయ = నన్ను రక్షించుము.
త్వాం వినా = నిన్ను కాక,
పరమ్ న **జానామి** = అన్యమెఱుగను.

తాత్పర్యము : –

పాఠాంతరాలు : –

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. హే గోపాలక!, హే కృపాజలనిధే!.... హే గోపీజననాథ! – అన్నియు సంబోధన ప్రథమావిభక్తి ఏకవచనరూపాంతములు; 2. పాలయ – పాల రక్షణే, సకర్మకమ్, సేట్, ఉభయ (పరస్మైపదీ) చురాది, లోట్, మ.ఏ; 3. జానామి – జ్ఞా అవబోధనే, సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, క్ర్యాది, లట్, ఉ.ఏ; 4. వి(నా) – తద్ధితాన్త – అవ్యయము.

క్రియాదర్శము : 1. పాలయ, 2. జానామి

పాలయ	పాలయతు / పాలయతాత్	పాలయతామ్	పాలయన్తు
	పాలయ / పాలయతాత్	పాలయతమ్	పాలయత
	పాలయాని	పాలయావ	పాలయామ.

జానామి	జానాతి	జానీతః	జానన్తి
	జానాసి	జానీథః	జానీథ
	జానామి	జానీవః	జానీమః

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితము. 11వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : పుండరీకాక్ష

శ్రీ కులశేఖరాళ్వారులచే రచితమైన 'ముకుందమాలా' స్తోత్రరాజమున 21వ శ్లోకముగ దర్శితమైన **'హే గోపాలక! .... పాలయ పరం జానామి న త్వాం వినా!'** అనే శ్లోకము బిల్వమంగళలీలాశుకుని **'శ్రీకృష్ణకర్ణామృతము'** ద్వితీయాశ్వాసమున 108వ శ్లోకముగ యథాతథముగ కాననగును.

(హే) పుండరీకాక్ష! – ఓ తెల్లదామరలవంటి నేత్రములు గలవాడా!

పుండరీకాక్ష! – **(హే) పుండరీకాక్ష!** – (హే) పుండరీకాక్షౌ – (హే) పుండరీకాక్షాः, అకారాన్తः, పుంలిఙ్గः, పుండరీకాక్షశబ్దः, సం.ప్ర.ఏ;

అ) పుండరీకమివ అక్షి యస్య సమాసాన్తः షచ్. విష్ణుः, త్రి. పుండరీకాక్షः, పుండరీకాక్షీ, పుండరీకాక్షమ్.

శ్లో॥ అపవిత్రः పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా ।
యः స్మరేత్ **పుండరీకాక్షం** స బాహ్యాభ్యన్తరः శుచిः ॥
– ఇతి వామనపురాణే

ఆ) A mark on the forehead consisting of three lines made with cowdung ashes.

ఇ) శ్లో॥ వసుర్వసుమనాస్సత్యస్సమాత్మా సమ్మితస్సమः ।
అమోఘः **పుణ్డరీకాక్షో** వృషకర్మా వృషాకృతిः ॥ 12
– శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రమ్ – 111వ నామము

భాష్యము : 'పుణ్డరీకం పరంధామ నిత్యమక్షరమవ్యయమ్ । తద్భవాన్ **పుణ్డరీకాక్షः**' ఇతి. పుణ్డరీకాక్షः, నిత్యవైకుణ్ఠవాసినాం దృష్టిభూత ఇత్యర్థः. యథా, 'దివీవ చక్షురాతతమ్' ఇతి.

'పుణ్డరీకం పరంధామ... పుణ్డరీకాక్షః' అను మహాభారత శ్లోకమునుబట్టి పుణ్డరీకమనగా నిత్యమై ఎన్నటికిని తరిగిపోని దివ్యధామము, పరమపదము అనియు అచటనుండి నిత్యసూరులుకూడ ఆ పుణ్డరీక పదముచేతనే వ్యవహరింపబడుదురనియు, కావున, పుణ్డరీకాణాం అక్షి, ఆ నిత్యసూరులకు నేత్రమువంటివాడు అని దీని యర్థము. జీవితమునందు నేత్రము ప్రధానమై జ్ఞానసాధనమైనట్లు పరమాత్మగూడ నిత్యసూరులకు అత్యంత ప్రియుడు అని, దివీవ చక్షురాతతమ్ అని పురుషసూక్తములోని మంత్రము తెలుపుచున్నది.

ఈ) **పుణ్డరీకాణాం అక్షి** అను విగ్రహమునందు ఇది **బహువ్రీహి** సమాసముకాక **తత్పురుష**సమాసమైనందున, చివరన్ను అక్షిన్ శబ్దము నకారాన్త నపుంసకలింగమైనను, సమాసాంతమునందు 'అచ్' ప్రత్యయము వచ్చి 'అ'కారాంతమైనది. మొదట నపుంసకలింగమైన అక్షిన్ శబ్దము ఇచట సమాసములో చేరగా భగవంతునికి అన్వయించుటచేత పుంలింగముగా మారినది. వ్యాకరణమహాభాష్యమున 'లింగం అశిష్యం లోకాశ్రయత్వాత్ లిఙ్గస్య' అని పతంజలి మహర్షిచే చెప్పబడియున్నందున, లౌకికవ్యవహారమున ఏ పదములు ఏయే లింగములు కలిగియున్నట్లు ప్రయోగింపబడుచున్నవో వాటిని లోకానుసారమే నిర్ణయింపవలెను గాని వ్యాకరణానుశాసనము వర్తించదు. కావున **పుండరీకాక్షః** అను పుంలిఙ్గప్రయోగము సాధువే.

– శ్రీమాన్ న.చ.రఘునాథాచార్యులవారు.

ఉ) శ్లో॥ తేన ద్విపానామివ **పుణ్డరీకో**
రాజ్ఞామజయ్యోఽజని **పుణ్డరీకః** ।
శాన్తే పితర్యాహృత **పుణ్డరీకా**
యం **పుణ్డరీకా**క్షమివ శ్రితాశ్రీః ॥ రఘువంశము 18-8

'మల్లినాథసూరి' సంజీవనీవ్యాఖ్య చూడుడు.

22

అవతారిక : 'గోపాలచూడామణి మాకు శ్రేయస్సు నొసంగుగాక' అని అర్థిస్తున్నారు ఈ శ్లోకములో శ్రీకులశేఖరులు.

శ్లో॥ భక్తాపాయభుజఙ్గారుడమణిస్త్రైలోక్యరక్షామణి –
ర్గోపీలోచనచాతకామ్బుదమణిస్సౌన్దర్యముద్రామణిః ।
యః కాన్తామణిరుక్మిణీఘనకుచద్వన్ద్వైకభూషామణిః
శ్రేయో దేవశిఖామణిర్దిశతు నో గోపాలచూడామణిః ॥ 22

పదవిభాగము :

భక్త + అపాయ–భుజఙ్గ–గారుడమణిః, త్రైలోక్య–రక్షామణిః,
గోపీ–లోచన–చాతక + అమ్బుదమణిః, సౌందర్య–ముద్రా–మణిః ।
యః, కాన్తా–మణి–రుక్మిణీ–ఘన–కుచ–ద్వంద్వ + ఏక–భూషా–మణిః
శ్రేయః, దేవ–శిఖా–మణిః, దిశతు, నః, గోపాల–చూడా–మణిః ।

అన్వయక్రమము : యః భక్త + అపాయ–భుజఙ్గ–గారుడమణిః.... కాన్తా–మణి–రుక్మిణీ–ఘన–కుచ–ద్వంద్వ + ఏక–భూషా–మణిః దేవశిఖామణిః (సః) గోపాల–చూడామణిః శ్రేయః నః దిశతు.

ప్రతిపదార్థము :

యః = ఎవడు,
భక్త + అపాయ–భుజంగ–గారుడమణిః = భక్తులయొక్క కష్టములనెడు సర్పములకు గరుడమణియో,
త్రైలోక్య–రక్షామణిః = ముల్లోకములను కాపాడుటయందు శ్రేష్ఠుడో,
గోపీ–లోచన–చాతక + అమ్బుద–మణిః = గోపికలయొక్క కన్నులనే చాతకపక్షులకు శ్రేష్ఠమైన కాలమేఘమో,
సౌందర్య–ముద్రా–మణిః = సౌందర్యమునకు ముద్రవేయువాడునో,
కాన్తా–మణి–రుక్మిణీ–ఘన–కుచ–ద్వంద్వ–ఏక–భూషామణిః = స్త్రీలలో శ్రేష్ఠురాలైన రుక్మిణీదేవియొక్క ఘనస్తనయుగ్మమునకు ఆభరణప్రాయమైనవాడునో,
దేవశిఖామణిః = దేవతలకు శిరోభూషణమైనవాడునో అగు
(సః) గోపాలచూడామణిః = అటువంటి గోపాలచూడామణి,
శ్రేయః = శ్రేయస్సును
నః = మాకు,
దిశతు = ఒసంగుగాక.

తాత్పర్యము : ఎవడు భక్తులయొక్క కష్టములనెడు సర్పములకు గరుడమంత్రమో, ముల్లోకములను కాపాడుటయందు సర్వశ్రేష్ఠుడో, గోపికలయొక్క కన్నులనే చాతకపక్షులకు శ్రేష్టమైన కాలమేఘమో, సౌందర్యమునకు ముద్రవేయువాడో, స్త్రీలలో శ్రేష్ఠురాలైన రుక్మిణీదేవియొక్క ఘనస్తనయుగ్మమునకు శిసలైన ఆభరణప్రాయమైనవాడో, దేవతలకు శిరోభూషణమైనవాడో, అటువంటి గోపాలచూడామణి శ్రేయస్సును మాకు ఒసంగును గాక.

పాఠాంతరాలు :

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. గోపాలచూడామణిః – మణిః – మణీ – మణయః, ఇకారాన్తాః, పుంలిఙ్గాః, మణిశబ్దాః, ప్ర.ఏ; 2. శ్రేయాః – అతిశయేన ప్రశస్యం ఈయసున్, శ్రేయాః – శ్రేయసీ – శ్రేయాంసి, సకారాన్తాః, నపుంసకలిఙ్గాః, శ్రేయస్ శబ్దాః, ద్వి.ఏ; 3. దిశతు – దిశ – అతిసర్జనే, సకర్మకమ్, అనిట్, ఉభయ (పరస్మైపదీ), తుదాది, లోట్, ప్ర.ఏ;

క్రియాదర్శము :

దిశతు	**దిశతు** / దిశతాత్	దిశతామ్	దిశన్తు
	దిశ / దిశతాత్	దిశతమ్	దిశత
	దిశాని	దిశావ	దిశామ

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితము. 11వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : అ) **గోపాలచూడామణిః**

చూడామణిః – ఎ) చూడాస్థితో మణిః బి) చూడాయాం మణిరివాస్య.

గోపాలానాం చూడామణిరస్యస్య – **గోపాలచూడామణిః**

బిల్వమంగళలీలాశుకులవారి శ్రీకృష్ణకర్ణామృతములోని (2-109) అత్యన్త ప్రసిద్ధి గలిగిన, ఈ దిగువన ఇవ్వబడిన శ్లోకమును ఇట అనుసంధానము చేసికొందుము.

శ్లో॥ కస్తూరీతిలకం లలాటఫలకే వక్షఃస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం, కరతలే వేణుం, కరే కంకణమ్ ।
సర్వాంగే హరిచందనం, చ కలయన్, కంఠే ముక్తావళిం
గోపస్త్రీపరివేష్టితో, విజయతే గోపాలచూడామణిః ॥

గోపస్త్రీపరివేష్టితః గోపాలచూడామణిః విజయతే = గోపికాస్త్రీలచేత పరివేష్టింపబడిన గోపాలచూడామణి సర్వాతిశాయియై ఒప్పారుచున్నాడు.

బిల్వమంగళుని కవితలో మాధుర్యాన్ని చిందించిన 'బాలకృష్ణుని దివ్యమంగళ విగ్రహము' ఈ శ్లోకము.

ఆ) శ్రీ సమ్మోహన తంత్రమున పార్వతీశ్వరసంవాదముగ నున్న 'శ్రీగోపాల సహస్రనామస్తోత్రము'ను ఇట అనుసంధానము చేసుకుందుము గాక.

అథ గోపాలసహస్రనామస్తోత్రప్రారంభః

శ్లో॥ ఓం క్లీం దేవః కామదేవః కామబీజ శిరోమణిః ।
శ్రీగోపాలో మహీపాలో వేదవేదాంతసాగరః ॥ 1

శ్లో॥ కృష్ణః కమలపత్రాక్షః **పుండరీకః** సనాతనః ।
గోపతిర్భూపతిః శాస్తా ప్రహర్తా విశ్వతోముఖః ॥ 2 ...

శ్లో॥ అపారకరుణాసింధుర్భగవాన్ భక్తతత్పరః ॥ 142

ఫలశ్రుతి

శ్లో॥ శ్రీగోపాలో మహాదేవి! వసేత్తస్య గృహే సదా ।
గృహే యత్ర సహస్రం చ నామ్నాం తిష్ఠతి పూజితమ్ ॥ 26
– ఇతి శ్రీగోపాలసహస్రనామస్తోత్రం సమాప్తమ్.

శ్రీకులశేఖరాళ్వార్ల విరచితమైన ఈ 22వ శ్లోకముయొక్క పారాయణ శ్రీగోపాల-సహస్రనామస్తోత్రపారాయణకు తుల్యమైనదిగ భావింపదగును.

23

అవతారిక : 'శ్రీకృష్ణమంత్రము'ను పదే పదే జపింపుడని ఇందు చెప్పబడుచున్నది.

శ్లో॥ శత్రుచ్ఛేదైకమన్త్రం సకలముషనిషద్వాక్యసంపూజ్యమన్త్రం
సంసారోత్తారమన్త్రం సముపచితతమస్సంఘనిర్యాణమన్త్రమ్ ।
సర్వైశ్వర్యైకమన్త్రం వ్యసనభుజగసందష్టసన్త్రాణమన్త్రం,
జిహ్వే శ్రీకృష్ణమంత్రం జప జప సతతం జన్మసాఫల్యమన్త్రమ్॥ 23

పదవిభాగము :

శత్రు-చ్ఛేదైక-మన్త్రమ్, సకలమ్, ఉపనిషద్-వాక్య-సంపూజ్య-మన్త్రమ్,
సంసార+ఉత్తార-మన్త్రమ్, సముపచిత-తమః-సంఘ-నిర్యాణమన్త్రమ్।
సర్వ+ఐశ్వర్య+ఏక-మన్త్రమ్, వ్యసన-భుజగ-సందష్ట-సంత్రాణ-మన్త్రమ్,
జిహ్వే, **శ్రీకృష్ణ-మన్త్రమ్**, జప, జప, సతతమ్, జన్మ-సాఫల్య-మన్త్రమ్ ॥

అన్వయక్రమము : (హే) జిహ్వే! శత్రు-చ్ఛేదైక-మన్త్రం సకలమ్ ఉపనిషద్-వాక్య-సంపూజ్య-మన్త్రం సంసార+ఉత్తార-మంత్రం సముపచిత-తమస్సంఘ-నిర్యాణ-మన్త్రం సర్వ+ఐశ్వర్య+ఏక-మంత్రం వ్యసన-భుజగ-సందష్ట-సంత్రాణ-మంత్రం, జన్మ-సాఫల్య-మంత్రం **శ్రీకృష్ణమంత్రం** సతతం జప జప.

ప్రతిపదార్థము :

(హే) జిహ్వే! = ఓ నాలుకా!
శత్రు-చ్ఛేదైకమన్త్రమ్ = శత్రువులను కడతేర్చే మంత్రమును,
సకలమ్ = అన్ని,
ఉపనిషద్వాక్య-సంపూజ్య-మన్త్రమ్ = ఉపనిషత్తులు ఘోషించే మంత్రమును,
సంసార+ఉత్తార-మన్త్రమ్ = జననమరణములనుండి తరింపజేయునట్టి మంత్రమును,
సముపచిత-తమస్సంఘ-నిర్యాణ-మంత్రమ్ = రాశిగా పేరుకొన్న అజ్ఞానమను చీకటియొక్క సమూహమును పారద్రోలు మంత్రమును,
సర్వ+ఐశ్వర్య+ఏక-మన్త్రమ్ = సకలసంపదలకు ముఖ్యమైన మంత్రమును
వ్యసన-భుజగ-సందష్ట-సంత్రాణ-మన్త్రమ్ = దుఃఖములనెడు సర్పములచేత కాటువేయబడిన వారిని కాపాడే మంత్రమును
జన్మ-సాఫల్య-మంత్రమ్ = పుట్టుకకు సాఫల్యమును కలుగజేయు మంత్రమును అగు
శ్రీకృష్ణమంత్రమ్ = (చతురక్షర) 'శ్రీకృష్ణ'మంత్రమును
సతతమ్ = ఎల్లప్పుడు,
జప జప = జపింపుము.

తాత్పర్యము : ఓ నాలుకా! శత్రువులను కడతేర్చే మంత్రమును, అన్ని ఉపనిషత్తులు ఘోషించే మంత్రమును, జననమరణములనుండి తరింపజేయునట్టి మంత్రమును, రాశిగా పేరుకున్న అజ్ఞానమను చీకటియొక్క సముదాయమును పారద్రోలు మంత్రమును, దుఃఖములనెడు సర్పములచే కాటువేయబడినవారిని కాపాడే మంత్రమును, పుట్టుకకు సాఫల్యము కలుగజేయు మంత్రమును అగు (చతురక్షర) శ్రీకృష్ణమంత్రమును నిరతము జపింపుము.

పాఠాంతరాలు : 1. సంసారోత్తారమన్త్రమ్ – సంసారోచ్ఛేదమన్త్రమ్,

2. సముపచితతమఃఃః

పదాదర్శము :

అ) **శ్రీకృష్ణమంత్రము**

'శ్రీకులశేఖరాళ్వార్ల' ఈ 23వ శ్లోకమునకు ప్రతిబింబముగానున్న 'శ్రీరామకర్ణామృతము' నందలి ప్రథమాశ్వాసము-78వ శ్లోకమును చూడుడు.

శ్లో॥ శత్రుచ్ఛేదైకమంత్రం సరసముపనిషద్వాక్యసంపూజ్యమంత్రం
సంసారోత్తారమంత్రం సముచితసమయే సంగనిర్వాణమంత్రమ్ ।
సర్వైశ్వర్యైకమంత్రం వ్యసనభుజగసందష్టసంత్రాణమంత్రం
జిహ్వే **శ్రీరామమంత్రం** జప జప సఫలం జన్మసాఫల్యమంత్రమ్ ॥

ఆ) **శ్రీకృష్ణమంత్రము** - చతురక్షరమహామంత్రము - మంత్రమహోదధిః - చతుర్దశః తరంగః

చతురక్షరః - కృష్ణమంత్రః

శ్లో॥ కామసంపుటితం కృష్ణపదం వేదాక్షరో మనుః ।
గాయత్రీనారదః కృష్ణచ్ఛందో మునిరధీశ్వరః ॥ 104

శ్లో॥ దీర్ఘారూఢేన కామేన షడంగన్యాసమాచరేత్ ।
కల్పద్రుమూలసంరూఢపద్మస్థం చిన్తయేద్ధరిమ్ ॥ 105

- ధ్యానమ్ -

శ్లో॥ కల్పద్రోరతిరమణీయపల్లవేభ్యః
ప్రోద్భూతైర్మణినికరైః ప్రసక్తిమీశమ్ ।
ధ్యాయేయం కనకనిభాంశుకే వసానం
భుంజానం దధినవనీతపాయసాని ॥

క్లీం కృష్ణ క్లీం

అస్య శ్రీకృష్ణమంత్రస్య నారద ఋషిః, గాయత్రీ ఛందః, శ్రీకృష్ణపరమాత్మా దేవతాఽఽత్మనోఽభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః

షడంగన్యాసః క్లాం హృదయాయ నమః, క్లీం శిరసే స్వాహా,
క్లూం శిఖాయై వషట్, క్లైం కవచాయ హుమ్,
క్లౌం నేత్రత్రయాయ వౌషట్, క్లః అస్త్రాయ ఫట్.

'సాందీపుని' వంటి ఋషితుల్యుని ఆశ్రయించుదురుగాక.

2. జపం అనేది 3 విధాలు

1. బాహ్యజపం, 2. ఉపాంశుజపం, 3. మానసికజపం.

జపంతో నిరంతరం భగవన్నామ స్మరణ చేయడంవల్ల, పరిపరివిధాల పరుగులు దీసే ఇంద్రియాలు స్థిమితపడతాయి, మనము ఏ మంత్రాన్నైతే జపిస్తున్నామో అది మన మనసులోకి అంతకంతకూ గాఢంగా చొచ్చుకుపోతుంది. తొలుత బలవంతముగా కనిపించే ఈ ప్రక్రియ ఒక సాధనగా రూపొందుతుంది.

మనసును భగవంతునియందు లయం చేసుకోవటమే జపంలోని అంతరార్థము. మంత్రోపదేశమును పూజ్యులనుండి పొందగలరు. విధివిధానములను తెలుసుకొని మిమ్మల్ని మీరు తరింపజేసుకొందురుగాక. సంస్కరింపబడుదుముగాక.

24

అవతారిక : 'దుఃఖనివారణ'కు అద్భుతమైన ఔషధము 'శ్రీకృష్ణభగవానుడే' అంటూ తన్మయత్వంలో మునుగుతున్నాడు శ్రీకులశేఖరులు.

శ్లో॥ వ్యామోహప్రశమౌషధం మునిమనోవృత్తిప్రవృత్త్యౌషధం
దైత్యేంద్రార్తికరౌషధం త్రిభువనీసఞ్జీవనైకౌషధమ్ ।
భక్తాత్యన్తహితౌషధం భవభయప్రధ్వంసనైకౌషధం
శ్రేయఃప్రాప్తికరౌషధం పిబ మనః! శ్రీకృష్ణదివ్యౌషధమ్ ॥ 24

పదవిభాగము :

వ్యామోహ-ప్రశమ + ఔషధమ్, ముని-మనః-వృత్తి-ప్రవృత్తి + ఔషధమ్,
దైత్య+ఇంద్ర+ఆర్తి-కర+ఔషధమ్, త్రిభువనీ-సంజీవన+ఏక+ఔషధమ్।
భక్త+అత్యన్త-హిత+ఔషధమ్, భవ-భయ-ప్రధ్వంసన+ఏక+ఔషధమ్,
శ్రేయః-ప్రాప్తి-కర+ఔషధమ్, పిబ, మనః!, శ్రీకృష్ణ-దివ్య+ఔషధమ్।

అన్వయక్రమము : (హే) మనః! వ్యామోహ-ప్రశమ-ఔషధం మునిమనః-వృత్తి-ప్రవృత్తి

+ ఔషధం. దైత్య + ఇంద్ర + ఆర్తి-కర + ఔషధం త్రిభువనీ-సంజీవన + ఏక + ఔషధం. భక్త + అత్యన్త-హిత-ఔషధం భవ-భయ-ప్రధ్వంసన + ఏక + ఔషధం శ్రేయః-ప్రాప్తి-కర + ఔషధం శ్రీకృష్ణ-దివ్య-ఔషధం పిబ.

ప్రతిపదార్థము :

(హే) మనః! = ఓ మనసా!
వ్యామోహ-ప్రశమ-ఔషధమ్ = అనురాగమనెడు మూర్ఛను పోగొట్టునట్టి ఔషధమును,
ముని-మనః-వృత్తి-ప్రవృత్తి + ఔషధమ్ = మునులయొక్క మనోవ్యాపారముయొక్క నడవడికి ఔషధమును,
దైత్యేంద్ర+ఆర్తి-కర+ఔషధమ్ = మేటి రాక్షసులకు ఆర్తిని కలిగించునట్టి ఔషధమును,
త్రిభువనీ-సంజీవన+ఏక+ఔషధమ్ = ముల్లోకములను కాచునటువంటి ముఖ్యమైన ఔషధమును,
భక్తి+అత్యన్త-హిత-ఔషధమ్ = భక్తులకు మిక్కిలి మేలును కలుగజేయు ఔషధమును,
భవ-భయ-ప్రధ్వంసన+ఏక+ఔషధమ్ = సంసారపు వెఱపును సమూలముగ ధ్వంసమొనర్చు ముఖ్యమైన ఔషధమును,
శ్రేయః-ప్రాప్తి-కర+ఔషధమ్ = శ్రేయస్సును పొందించెడు ఔషధమును అగు,
శ్రీకృష్ణ-దివ్య+ఔషధమ్ = 'శ్రీకృష్ణుడు' అనెడు దివ్య ఔషధమును
పిబ = పానము చేయుము.

తాత్పర్యము : ఓ మనసా! అనురాగమనెడు మూర్ఛను పోగొట్టునట్టి ఔషధమును, మునుల మనోవ్యాపారముయొక్క నడవడికి ఔషధమును, మేటి రాక్షసులకు ఆర్తిని కలిగించునట్టి ఔషధమును, ముల్లోకములను కాచునట్టి ఔషధమును, భక్తులకు మిక్కిలి మేలును కలుగజేయు ఔషధమును, సంసారపు వెఱపును సమూలముగ ధ్వంసమొనర్చు ముఖ్యమైన ఔషధమును, శ్రేయస్సును పొందించెడు ఔషధమును అగు 'శ్రీకృష్ణుడు' అనెడు దివ్య-ఔషధమును పానముచేయుము.

పాఠాంతరాలు : త్రిభువనీ... - త్రిభవనే,

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. (హే) మనః! – **(హే) మనః!** – (హే) మనసీ! – (హే) మనాంసి, సకారాన్తః, నపుంసకలిఙ్గః, మనస్ శబ్దః, సం.ప్ర.ఏ; 2. శ్రీకృష్ణదివ్యౌషధమ్ – **ఔషధమ్** – ఔషధీ – ఔషధాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, ...ఔషధశబ్దః, ద్వి.ఏ; 3. పిబ – పా పానే (త్రాగుట), భ్వాది, సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లోట్, మ.ఏ.

క్రియాదర్శము :

పిబ	పిబతు / పిబతాత్	పిబతామ్	పిబన్తు
	పిబ	పిబతమ్	పిబత
	పిబాని	పిబావ	పిబామ

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితము, 11వ శ్లోకవ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : పిబ – లోట్ మధ్యమపురుషైకవచనాంతః

పిబ రే! – రామరసమ్ జఙ్ఝోటిరాగః – ఆదితాళమ్

శ్రీసదాశివబ్రహ్మేంద్రకీర్తన

పిబ రే! రామరసం – రసనే!

1. దూరీకృతపాతకసంసర్గం
పూరితనానావిధఫలవర్గమ్ ॥ పిబ రే!।

2. జననమరణభయశోకవిదూరం
సకలశాస్త్రనిగమాగమసారమ్ ॥ పిబ రే!।

3. పరిపాలితసరసిజగర్భాణ్డం
పరమపవిత్రీకృతపాషణ్డమ్ ॥ పిబ రే!।

4. శుద్ధపరమహంసాశ్రయగీతం
శుక-శౌనక-కౌశిక-ముఖపీతమ్ ॥ పిబ రే!।

శ్రీరామనామరసమునో నా జిహ్వేంద్రియమా! ఆస్వాదింపవే! ఆస్వాదించి చెన్నొందవే!

1. రామరసము నాస్వాదింపుము. పాపములు నీదరి జేరవు. రామరసపాన మొనరింపుము – చతుర్విధపురుషార్థములు కోకొల్లలుగా ఫలించును.

2. శ్రీరామనామామృతసేవనముచే – 'చచ్చెదమని – మరల పుట్టెదమని' భయము ఏది ఇంతవరకు పీడించుచున్నదో – అది మటుమాయమైపోవునే! జిహ్వేంద్రియమా! శ్రీరామరసమును పానమొనరింపవే! ఇది సకలవేదసారమే. సర్వశాస్త్రములు, ఆగమములు దీనినే నిరూపించుచున్నవే!

3. బ్రహ్మాండము నెవరు పాలించుచున్నారు. శ్రీరామనామామృతము పతితులను సైతము పరమ పవిత్రులుగా మార్చగలదేది? శ్రీరామ రసాయనము! అది మాత్రమే ఆ పని చేయగలదు.

అందుకే ఓ రసనేంద్రియమా! రామరసపానముజేసి రంజిల్లవే.

4. నిర్మలాంతఃకరణులైన యోగివరేణ్యులు (పరమశివేంద్రులు) శ్రీరామనామమును గానము చేయుచుందురే. ఓ రసనేంద్రియమా! శ్రీశుకయోగి – శౌనకమునివరుడు – విశ్వామిత్రమహర్షి శ్రీరామనామామృతము నాదరముతో సేవించినవారే సుమా! ఓ నా జిహ్వేంద్రియమా! రామరసాయనమును సేవింపవే!

శ్రీకృష్ణదివ్యౌషధము ఇట శ్రీరామరసము

25

అవతారిక : 'శ్రీమన్నారాయణుడు' సర్వోత్కృష్టుడు అని ఈ శ్లోకమున చెప్పబడుచున్నది.

శ్లో॥ ఆమ్నాయాభ్యసనాన్యరణ్యరుదితం వేదవ్రతాన్యన్వహం
మేదశ్ఛేదఫలాని పూర్తవిధయస్సర్వే హుతం భస్మని ।
తీర్థానామవగాహనాని చ గజస్నానం వినా యత్పద-
ద్వంద్వాంభోరుహసంస్మృతిం విజయతే దేవస్స నారాయణః ॥

పదవిభాగము :

ఆమ్నాయ+అభ్యాసనాని, అరణ్య-రుదితమ్, వేద-వ్రతాని, అను+అహమ్, మేదః+ఛేద-ఫలాని, పూర్త-విధయః, సర్వే, హుతమ్, భస్మని ।

తీర్థానామ్, అవగాహనాని, చ, గజస్నానమ్, వినా, యత్పద–
ద్వంద్వ+అమ్భోరుహ–సంస్మృతిమ్, విజయతే, దేవః, సః, నారాయణః ।

అన్వయక్రమము : యత్–పద–ద్వంద్వ–అమ్భోరుహ–సంస్మృతిమ్ వినా ఆమ్నాయ+ అభ్యసనాని అరణ్యరుదితమ్ అన్వహం వేద–ప్రతాని మేధః–భేదఫలాని సర్వే పూర్త–విధయః భస్మని హుతం తీర్థానామ్ అవగాహనాని గజస్నానం సః దేవః నారాయణః విజయతే ।

ప్రతిపదార్థము :

యత్ =
యత్ పద–ద్వంద్వ+అమ్భోరుహ–సంస్మృతిమ్ వినా = ఏ శ్రీమన్నారాయణ మూర్తియొక్క కమలములవంటి పాద యుగలముయొక్క ధ్యానము లేక,
ఆమ్నాయ + అభ్యసనాని = వేదములను అభ్యసించుటలు,
అరణ్యరుదితమ్ = అరణ్యరోదనమో;
అన్వహమ్ = ప్రతిదినము,
వేదప్రతాని = వేదమునందు చెప్పబడిన ప్రతములు,
మేధశ్ఛేదఫలాని = కొవ్వు కరుగుటకు ఫలములుగా అగునో;
సర్వే = సమస్తమైన,
పూర్త–విధయః–చెఱువులు త్రవ్వించుటవంటి ధర్మకార్యములు,
భస్మని = బూడిదలో
హుతమ్ = హోమము చేయుటవంటివో;
తీర్థానామ్ = పుణ్యనదులలో,
అవగాహనాని చ = స్నానములు,
గజస్నానమ్ = ఏనుగుయొక్క స్నానము వంటివో;
సః దేవః నారాయణః = ఆ భగవంతుడగు శ్రీమన్నారాయణుడు
విజయతే = సర్వోత్కృష్టుడై విరాజిల్లుచున్నాడు.

తాత్పర్యము : ఏ శ్రీమన్నారాయణుని యొక్క కమలములవంటి పాదయుగలముయొక్క ధ్యానము లేక, వేదములను అభ్యసించుట, 'అరణ్యరోదన' అవుతుందో; ప్రతిదినము వేదమునందు చెప్పబడిన ప్రతములు – కొవ్వు కరుగుటకు ఫలముగా అగునో; చెఱువులు త్రవ్వించుటవంటి ధర్మకార్యములన్నీ – బూడిదలో హోమము చేయుట వంటివో;

పుణ్యనదులలో స్నానములును – గజస్నానము వంటివో; ఆ శ్రీమన్నారాయణుడు సర్వోత్కృష్టుడై విరాజిల్లుచున్నాడు.

పాఠాంతరాలు :

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. అభ్యసనాని – అభ్యసనమ్ – అభ్యసనే – **అభ్యసనాని**, అకారాన్తః నపుంసకలింగః, అభ్యసనశబ్దః, ప్ర.బ; 2. అరణ్యరుదితమ్ – (**అరణ్యే రుదితమ్**) – **రుదితమ్** – రుదితే – రుదితాని; అకారాన్తః, నపుంసకలిఙ్గః, అరణ్యరుదితశబ్దః, ప్ర.ఏ; 3. అన్వహమ్ – (అను అహన్ అచ్) – అవ్యయము; 4. వేదవ్రతాని – వేదవ్రతమ్ – వేదవ్రతే – **వేదవ్రతాని**, అకారాన్తః, నపుంసకలిఙ్గః, వేదవ్రతశబ్దః, ప్ర.బ; 5. మేధశ్ఛేదఫలాని – ఫలమ్ – ఫలే – **ఫలాని**, అకారాన్తః, నపుంసకలిఙ్గః, ...ఫలశబ్దః, ప్ర.బ; 6. సర్వే – సర్వః – సర్వౌ – **సర్వే**; అకారాన్తః, పుంలిఙ్గ స్సర్వశబ్దః, ప్ర.బ; 7. పూర్తవిధయః – పూర్తవిధిః – పూర్తవిధీ – **పూర్తవిధయః**, ఇకారాన్తః, పుంలిఙ్గః, పూర్తవిధిశబ్దః, ప్ర.బ; 8. భస్మని – **భస్మని** – భస్మనోః – భస్మసు, నకారాన్తః, నపుంసకలిఙ్గః, భస్మన్శబ్దః, స.ఏ; 9. హుతమ్ – **హుతమ్** – హుతే – హుతాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, హుతశబ్దః, ప్ర.ఏ; 10. యత్...సంస్మృతిమ్ – **సంస్మృతిమ్** – సంస్మృతీ – సంస్మృతీః, ఇకారాన్తః, స్త్రీలిఙ్గః, సంస్మృతిశబ్దః, ద్వి.ఏ; 11. తీర్థానామ్ – తీర్థస్య – తీర్థయోః – తీర్థానామ్, అకారాన్తః, నపుంసకలిఙ్గః, తీర్థశబ్దః, ష.బ; 12. అవగాహనాని – (అవ గాహ ల్యుట్) – అవగాహనమ్ – అవగాహనే – **అవగాహనాని**, అకారాన్తః, నపుంసకలిఙ్గః, అవగాహనశబ్దః, ప్ర.బ; 13. **నారాయణః** – నారాయణః – నారాయణౌ – నారాయణాః, అకారాన్తః, పుంలిఙ్గః, నారాయణశబ్దః, ప్ర.ఏ; 13. విజయతే – 19వ శ్లోకవ్యాఖ్యాన భాగమును చూడుడు.

క్రియాదర్శము :

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితము. 11వ శ్లోకవ్యాఖానభాగము చూడుడు.

పదాదర్శము : నారాయణః – ఇట **'యాజుషీయనారాయణోపనిషత్'**ను అనుసంధానము చేసుకుందుము.

శ్రీగురుభ్యో నమః హరిః ఓమ్

యాజుషీయనారాయణోపనిషత్

శ్లో॥ మయా తత్కార్యమఖిలం యద్బోధాద్యాత్యపహ్నవమ్ ।
త్రిపాన్నారాయణాఖ్యం తత్ కలయే స్వాత్మమాత్రతః ॥

ఓం సహనావవత్వితి శాన్తిః

ఓం అథ పురుషోహవై నారాయణోఽకామయత, ప్రజాః సృజేయేతి, నారాయణాత్ప్రాణో జాయతే, మనస్సర్వేంద్రియాణి చ, ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ, నారాయణాద్బ్రహ్మా జాయతే, నారాయణాద్రుద్రో జాయతే, నారాయణాదింద్రో జాయతే, నారాయణాత్ప్రజాపతిః ప్రజాయతే, నారాయణాద్ద్వాదశాదిత్యా రుద్రా వసవస్సర్వాణి ఛందాంసి, నారాయణాదేవ సముత్పద్యంతే, నారాయణాత్ప్రవర్తన్తే, నారాయణే ప్రలీయన్తే, **ఏతదృగ్వేదశిరోఽధీతే ।** 1

అథ నిత్యో నారాయణః, బ్రహ్మా నారాయణః, శివశ్చ నారాయణః, శక్రశ్చ నారాయణః, కాలశ్చ నారాయణః, అధశ్చ నారాయణః, అంతర్బహిశ్చ నారాయణః. నారాయణ ఏవేదగ్సర్వం, యద్భూతం యచ్చ భవ్యం, నిష్కళంకో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాతశ్శుద్ధో దేవ ఏకో నారాయణః, న ద్వితీయోఽస్తి కశ్చిత్, య ఏవం వేద స విష్ణురేవ భవతి స విష్ణురేవ భవతి, **ఏతద్యజుర్వేదశిరోఽధీతే ।** 2

ఓం ఇత్యగ్రే వ్యాహరేత్, నమ ఇతి పశ్చాత్, 'నారాయణాయ' ఇత్యుపరిష్టాత్, **ఓమిత్యేకాక్షరమ్, నమ ఇతి ద్వే అక్షరే, 'నారాయణాయ' ఇతి పంచాక్షరాణి, ఏతద్వై నారాయణస్యాష్టాక్షరం పదమ్,** యోహవై నారాయణస్యాష్టాక్షరం పదమధ్యేతి, అనపబ్రువస్సర్వమాయురేతి, విందతే ప్రాజాపత్యమ్, రాయస్పోషం గౌపత్యమ్, తతోఽమృతత్వమశ్నుతే తతోఽమృతత్వమశ్నుత ఇతి, **ఏతత్సామవేదశిరోఽధీతే ।** 3

ప్రత్యగానందం బ్రహ్మ పురుషం ప్రణవస్వరూపమ్, అకార ఉకారోమకార ఇతి, తానేకధా సమభవత్తదేవ తదోమితి యముక్త్వా ముచ్యతే యోగీ జన్మసంసార బంధనాత్, ఓం నమో నారాయణాయ ఇతి మంత్రోపాసకః వైకుంఠభవనం గమిష్యతి, తదిదం పుండరీకం విజ్ఞానఘనం తస్మాత్ తటిదాభమాత్రమ్, బ్రహ్మణ్యో దేవకీపుత్రో, బ్రహ్మణ్యో మధుసూదన ఇతి, సర్వభూతస్థమేకం వై నారాయణం కారణపురుషమకారణం పరంబ్రహ్మోమ్, **ఏతదథర్వశిరోఽధీతే ।** 4

ప్రాతరధీయానో రాత్రికృతం పాపం నాశయతి ।
సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి ।

తత్సాయం ప్రాతరధీయానః అపాపో భవతి ।
మాధ్యందినమాదిత్యాభిముఖోఽధీయమానః ।
పంచమహాపాతకోఽపాతకాత్ప్రముచ్యతే ।

సర్వవేదపారాయణపుణ్యం లభతే, నారాయణసాయుజ్యమవాప్నోతి, శ్రీమన్నారాయణసాయుజ్యమవాప్నోతి, య ఏవం వేద, **ఇత్యుపనిషత్.**

ఓం సహనావవత్వితి శాన్తిః
ఇతి నారాయణోపనిషత్సమాప్తా ।

26

అవతారిక : 'ఏ కార్యమునైనను భగవన్నామమును స్మరించియే చేయవలయు'నని శ్రీకులశేఖరులు ఈ శ్లోకమున చెప్పుచున్నారు.

శ్లో॥ శ్రీమన్నామ ప్రోచ్య నారాయణాఖ్యం
కే న ప్రాపుర్వాఞ్ఛితం పాపినోఽపి ।
హా! నః పూర్వం వాక్ప్రవృత్తా న తస్మిం -
స్తేన ప్రాప్తం గర్భవాసాదిదుఃఖమ్ ॥ 26

పదవిభాగము :

శ్రీమత్, నామ, ప్రోచ్య, నారాయణ + ఆఖ్యమ్,
కే, న, ప్రాపుః, వాంఛితమ్, పాపినః, అపి ।
హా! నః, పూర్వమ్, వాక్, ప్రవృత్తా, న, తస్మిన్,
తేన, ప్రాప్తమ్, గర్భవాస + ఆది - దుఃఖమ్ ॥

అన్వయక్రమము : పాపినః అపి కే శ్రీమత్ నారాయణాఖ్యం నామ ప్రోచ్య వాంఛితం న ప్రాపుః. హా! పూర్వం నః వాక్ తస్మిన్ న ప్రవృత్తా. తేన గర్భ-వాస+ఆది-దుఃఖమ్ ప్రాప్తమ్.

ప్రతిపదార్థము :

పాపినః అపి = పాపాత్ములైనను,

కే = ఎవరు
శ్రీమత్ 'నారాయణ' + ఆఖ్యమ్ = 'శ్రీమన్నారాయణుడు' అనెడు
నామ = నామము,
ప్రోచ్య = పలికి,
వాంఛితమ్ = కోరిన కోరికను,
న ప్రాపుః = పొందకుండా ఉన్నారా? అంటే పొందారనే భావము.
పూర్వమ్ = గతమున,
నః = మనయొక్క,
వాక్ = వాక్కు
తస్మిన్ = ఆ 'శ్రీమన్నారాయణ' నామమునందు
న ప్రవృత్తా = ప్రవర్తించలేదు
తేన = ఆ కారణము చేత
గర్భ-వాస + ఆది-దుఃఖమ్ = గర్భవాసము మొదలగు దుఃఖము,
ప్రాప్తమ్ = సంభవించినది.

తాత్పర్యము : పాపాత్ములైనను ఎవరు 'శ్రీమన్నారాయణుడు' అనెడు నామము పలికి కోరిన కోరికను పొందకుండా ఉన్నారా? అంటే పొందారనే భావము. గతమున మనయొక్క వాక్కు ఆ 'శ్రీమన్నారాయణ' నామమునందు ప్రవర్తించలేదు. ఆ కారణముచేత గర్భవాసము మొదలగు దుఃఖము సంభవించింది.

పాఠాంతరాలు :

విభక్తులు - క్రియలు - అవ్యయాలు :

1. శ్రీమత్ (శ్రీ మతుప్) - **శ్రీమత్** - శ్రీమతే - శ్రీమతాని, దకారాన్తః, నపుంసకలిఙ్గః, శ్రీమద్ శబ్దః, ప్ర.ఏ., **శ్రీమద్ (శ్రీమతుప్) త్రి. మాన్-మతీ-మత్**; 2. నామ - **నామ** - నామ్నీ / నామనీ - నామాని, నకారాన్తః, నపుంసకలిఙ్గః, నామన్శబ్దః, ప్ర.ఏ; 3. ప్రోచ్య - ల్యబన్తము; 4. వాంఛితమ్ - **వాంఛితమ్** - వాంఛితే - వాంఛితాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, వాంఛితశబ్దః, ద్వి.ఏ; 5. ప్రాపుః - ప్ర+ఆపుః - ఆప్ల (ఆప్) వ్యాప్తౌ (వ్యాపించుట) స్వాది, సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లిట్, ప్ర.బ; 6. నారాయణ + ఆఖ్యమ్ - **...ఆఖ్యమ్** - ...ఆఖ్యే - ...ఆఖ్యాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, ...ఆఖ్యశబ్దః,

ప్ర.ఏ; 7. వాక్ – **వాక్**/గ్ – వాచౌ – వాచః, చకారాన్తః, స్త్రీలిఙ్గః, 'వాచ్'శబ్దః, ప్ర.ఏ; 8. ప్రవృత్తా – **ప్రవృత్తా** – ప్రవృత్తే – ప్రవృత్తాः, ఆకారాన్తః స్త్రీలింగః, ప్రవృత్తిశబ్దః, ప్ర.ఏ; 9. దుఃఖమ్ (దుష్టాని ఖాని యస్మిన్, దుష్టం ఖనతి ఖన డ, దుఃఖ అచ్ వా) **దుఃఖమ్** – దుఃఖే – దుఃఖాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, దుఃఖశబ్దః, ప్ర.ఏ; 10. ప్రాప్తమ్ (ప్ర + ఆప్ + క్త) – **ప్రాప్తమ్** – ప్రాప్తే – ప్రాప్తాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, ప్రాప్తశబ్దః, ప్ర.ఏ; 11. హా శోకఖేదనిందాసంభ్రమవిస్మయేషు ప్రసిద్ధోఽయమ్. అ.కో.(878)

క్రియాదర్శము : 1. ప్రాపుः – లిట్ – ప్ర.బ.

ప్రాపుः	ప్రాప	ప్రాపతుः	**ప్రాపుः**
	ప్రాపిథ	ప్రాపథుः	ప్రాప
	ప్రాప	ప్రాపివ	ప్రాపిమ

ఛందస్సు : 1. త్రిష్టుభ్, 2. **శాలినీ**

లక్షణము : మాత్తౌ గౌ చేచ్ఛాలినీ వేదలోకైः ।

శ్లోకపాదము / గణవిభజన 11 అక్షరాలు (4, 7)

శ్రీ	మ	న్నా	మ	ప్రో	చ్య	నా	రా	య	ణా	ఖ్యం
U	U	U	U	U	I	U	U	I	U	U
		మ		త			త		గ	గ

పదాదర్శము : ఇట **(అథర్వణరహస్యే – ఉత్తరభాగే) నారాయణహృదయాన్తర్గత–మూలాష్టకమును** అనుసంధానము చేసుకుందుము.

ఓం

శ్లో॥ నారాయణः పరం జ్యోతిరాత్మా నారాయణः పరः ।
నారాయణः పరం బ్రహ్మ నారాయణ! నమోఽస్తు తే ॥ 1

శ్లో॥ నారాయణः పరో దేవో ధాతా నారాయణः పరः ।
నారాయణः పరో ధాతా నారాయణ! నమోఽస్తు తే ॥ 2

శ్లో॥ నారాయణः పరం ధామ ధ్యానం నారాయణः పరः ।
నారాయణः పరోధర్మో నారాయణ! నమోఽస్తు తే ॥ 3

శ్లో॥ నారాయణః పరో వేద్యః విద్యా నారాయణః పరః ।
విశ్వం నారాయణః సాక్షాన్నారాయణ! నమోఽస్తు తే ॥ 4

శ్లో॥ నారాయణాద్విధిర్జాతో జాతో నారాయణాద్భవః ।
జాతో నారాయణాదింద్రో నారాయణ! నమోఽస్తు తే ॥ 5

శ్లో॥ రవిర్నారాయణస్తేజః చంద్రో నారాయణో మహః ।
వహ్నిర్నారాయణః సాక్షాన్నారాయణ! నమోఽస్తు తే ॥ 6

శ్లో॥ నారాయణ ఉపాస్యః స్యాద్గురుర్నారాయణః పరః ।
నారాయణః పరో బోధో నారాయణ! నమోఽస్తు తే ॥ 7

శ్లో॥ నారాయణః ఫలం ముఖ్యం సిద్ధిర్నారాయణః సుఖమ్ ।
సేవ్యో నారాయణః శుద్ధో నారాయణ! నమోఽస్తు తే ॥ 8

(ముఖ్యం ఫలం నారాయణః, సుఖం సిద్ధిః నారాయణః, శుద్ధః సేవ్యః నారాయణః, (హే) నారాయణ! తే నమః) భావము – సుస్పష్టము.

27

అవతారిక : ఈ శ్లోకమున 'భగవంతునకు దాసానుదాసుడను...' అని శ్రీకులశేఖరులు తనను గుఱించి తాను అలా సంభావించుకొంటున్నారు.

శ్లో॥ మజ్జన్మనః ఫలమిదం మధుకైటభారే!
మత్ప్రార్థనీయమదనుగ్రహ ఏష ఏవ ।
త్వద్భృత్యభృత్యపరిచారకభృత్యభృత్య –
భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోకనాథ! ॥ 27

పదవిభాగము :

మత్ + జన్మనః, ఫలమ్, ఇదమ్, మధు-కైటభ + అరే!,
మత్ + ప్రార్థనీయ-మత్ + అనుగ్రహః, ఏషః, ఏవ ।
త్వత్ + భృత్య-భృత్య-పరిచారక-భృత్య-భృత్య-
భృత్యస్య, భృత్యః, ఇతి, మామ్, స్మర, లోక-నాథ! ॥

అన్వయక్రమము : (హే) మధు-కైటభ+అరే! మజ్జన్మనః ఫలమ్ ఇదం మత్-ప్రార్థనీయ-మదనుగ్రహః ఏషః ఏవ. లోక-నాథ! త్వద్... భృత్యస్య భృత్యః ఇతి మాం స్మర.

ప్రతిపదార్థము :

(హే) మధు-కైటభ+అరే! = మధు-కైటభులనెడు రాక్షసులకు శత్రువైనవాడా!,
మత్ + జన్మనః = నా పుట్టుకకు,
ఫలమ్ = ప్రయోజనము,
ఇదమ్ = ఇదియే.
మత్ + ప్రార్థనీయ-మత్ + అనుగ్రహః = నాచేత ప్రార్థించదగ్గది, నీవు నాకు అనుగ్రహించదగ్గదీ.
ఏషః ఏవ = ఇదియే.
లోకనాథ! = ఓ జగన్నాయకా!
త్వద్ భృత్య... భృత్యస్య = నీ దాస... దాసునికి,
భృత్యః ఇతి = 'దాసుడు' అని,
మామ్ = నన్ను,
స్మర = తలంచుము.

తాత్పర్యము : ఓ మధుకైటభారీ! నా పుట్టుకకు ప్రయోజనము ఇదియే. నాచేత ప్రార్థించదగ్గదీ, నీవు నాకు అనుగ్రహించదగ్గదీ ఇదియే. ఓ జగన్నాయకా! నీ దాస... దాసునికి 'దాసుడు' అని నన్ను తలంచుము.

పాఠాంతరాలు : -

విభక్తులు - క్రియలు - అవ్యయాలు :

1. మజ్జన్మనః **(జన్ మనిన్)** - **జన్మనః** - జన్మనోః - జన్మనామ్, నకారాన్తః, నపుంసకలిఙ్గః, జన్మశబ్దః, ష.ఏ; 2. మధుకైటభారే! - **(హే) మధుకైటభారే!** - (హే) మధుకైటభారీ! - (హే) మధుకైటభారయః, ఇకారాన్తః, పుంలిఙ్గః, ...అరిశబ్దః, సం.ప్ర.ఏ; 3. ఫలమ్ - **ఫలమ్** - ఫలే - ఫలాని, అకారాన్తః, నపుంసకలిఙ్గః, ఫలశబ్దః, ప్ర.ఏ; 4. అనుగ్రహః - **అనుగ్రహః** - అనుగ్రహౌ - అనుగ్రహాః, అకారాన్తః, పుంలిఙ్గః, అనుగ్రహశబ్దః, ప్ర.ఏ; 5. లోకనాథ! - **లోకనాథ!** - లోకనాథౌ - లోకనాథాః, అకారాన్తః, పుంలిఙ్గః, లోకనాథశబ్దః, సం.ప్ర.ఏ; 6. భృత్యః - **భృత్యః** - భృత్యౌ, భృత్యాః, అకారాన్త, పుంలిఙ్గః,

భృత్యశబ్దః, ప్ర.ఏ; 7. స్మర – స్మృ – చిన్తాయామ్ (స్మరించుట) సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, భ్వాది, లోట్, మ.ఏ.

క్రియాదర్శము :

స్మర	స్మరతు / స్మరతాత్	స్మరతామ్	స్మరన్తు
	స్మర / స్మరతాత్	స్మరతమ్	స్మరత
	స్మరాణి	స్మరావ	స్మరామ

ఛందస్సు : 1. శాక్వరీ, 2. వసంతతిలకా – 1వ శ్లోక వ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : "త్వద్భృత్యభృత్యపరిచారకభృత్యభృత్యభృత్యస్య' 'భృత్య ఇతి'.

"వేదాపహారం చేసిన మధుకైటభులను నిరసించి బ్రహ్మకు వేదాలను తిరిగి వచ్చే రీతిలోని ఆశ్రిత వాత్సల్యలోకనాథత్వాది గుణాలకు జితులై నీకు భృత్యులుగా ఉండేవారికి" – అని భావము.

యః భృత్యః తస్య యః పరిచారకః, తస్య యః భృత్యః, తస్య
యః భృత్యః, తస్య యః భృత్యః, తస్య.

భృత్య ఇతి – వీడు భృత్యుడు అగుగాక.

'భృత్యపరంపరలో ఏడవవాడుగా ఈ కులశేఖరులు అగుగాక' అని నీవు సంకల్పించాలి – అని భావము. – 'ముకుందమాలా' స్తోత్రమునకు డా॥ ఈ.ఏ. శింగరాచార్యులవారు అందించిన వ్యాఖ్య.

28

అవతారిక : ఈ శ్లోకమున 'భగవన్మహిమ'ను స్తుతించుట చెప్పబడుచున్నది.

శ్లో॥ నాథే నః పురుషోత్తమే త్రిజగతామేకాధిపే చేతసా
సేవ్యే స్వస్య పదస్య దాతరి సురే నారాయణే తిష్ఠతి ।
యం కఞ్చిత్పురుషాధమం కతిపయగ్రామేశమల్పార్థదం
సేవాయై మృగయామహే నరమహో! మూఢా వరాకా వయమ్ ॥ 28

పదవిభాగము :

నాథే, నః, పురుషోత్తమే, త్రి-జగతామ్, ఏకాధిపే, చేతసా,
సేవ్యే, స్వస్య, పదస్య, దాతరి, సురే, నారాయణే, తిష్ఠతి ।
యమ్, కంచిత్, పురుష+అధమమ్, కతిపయ-గ్రామేశమ్, అల్పార్థ-దమ్
సేవాయై, మృగయామహే, నరమ్, అహో!, మూఢాః, వరాకాః వయమ్ ।

అన్వయక్రమము : త్రిజగతామ్ ఏకాధిపే చేతసా సేవ్యే స్వస్య పదస్య దాతరి పురుషోత్తమే నారాయణే సురే నః నాథే తిష్ఠతి కతిపయ-గ్రామేశమ్ అల్పార్థ-దం యం కంచిత్ పురుష+అధమం నరం సేవాయై మృగయామహే. అహో వయం మూఢాః వరాకాః.

ప్రతిపదార్థము :

త్రిజగతామ్ = మూడులోకములకు,
ఏకాధిపే = ఏకైక నాయకుడు,
చేతసా = మనస్సుచేత,
సేవ్యే = కొలువదగినవాడు,
స్వస్య = తనదైన,
పదస్య = స్థానమునకు,
దాతరి = దాతయగువాడు,
పురుషోత్తమే = పురుషోత్తముడు,
నారాయణే = శ్రీమన్నారాయణుడు
సురే = భగవంతుడు,
నః = మనకు
నాథే = నాయకుడై
తిష్ఠతి (సతి) = ఉండగా;
కతిపయ-గ్రామేశమ్ = కొన్ని గ్రామములకు అధికారియును,
అల్పార్థ-దమ్ = కించిత్ ధనాన్ని ఇవ్వగలవాడును,
యమ్ కంచిత్ = ఎవనినో ఒక,
పురుష + అధమమ్ = పురుషాధముడైన,
నరమ్ = మానవుణ్ణి,

సేవాయై = కొలువు కొఱకు,
మృగయామహే = వెదకుచున్నాము.
అహో = అయ్యో!,
వయమ్ = మనము,
మూఢాః = మూర్ఖులము
వరాకాః = పనికిమాలినవారము (గదా!)

తాత్పర్యము : మూడు లోకములకు ఏకైక నాయకుడు, మనస్సుచేత కొలువదగినవాడు, తన స్థానముయొక్క దాతయగువాడు, (వైకుంఠప్రాప్తి కలిగించేవాడు), పురుషోత్తముడు, శ్రీమన్నారాయణుడు, భగవంతుడు, మనకు నాయకుడై ఉండగా; కొన్ని గ్రామములకు అధికారియును, కించిత్ ధనాన్ని ఇవ్వగలవాడును, ఎవనినో ఒక పురుషాధముడైన మానవుణ్ణి కొలువుకొఱకు వెదకుచున్నాము (గదా!), అయ్యో మనము (ఎంతటి) మూర్ఖులము, పనికిమాలినవారము.

పాఠాంతరాలు : –

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. త్రిజగతామ్ – త్రిజగతః – త్రిజగతోఃు – **త్రిజగతామ్**, తకారాన్తఃు, క్లీబవలిఙ్గఃు, త్రిజగత్శబ్దఃు, ష.బ; 2. (పురుషేషు అధమఃు) **పురుషాధమఃు** – పురుషాధమౌ – పురుషాధమాన్, అకారాన్తఃు, పుంలిఙ్గఃు, పురుషాధమశబ్దఃు, ద్వి.ఏ; 3. సేవాయై – **సేవాయై** – సేవాభ్యామ్ – సేవాభ్యఃు, ఆకారాన్తఃు, స్త్రీలిఙ్గఃు, సేవాశబ్దఃు, చ.ఏ; 4. మృగయామహే – మృగ – అన్వేషణే, సకర్మకమ్, చురాది, సేట్, ఆత్మనేపదీ। అదన్తఃు। అగర్వీయఃు। లట్, ఉ.బ.

క్రియాదర్శము :

మృగయామహే	మృగయతే	మృగయేతే	మృగయన్తే
	మృగయసే	మృగయేథే	మృగయధ్వే
	మృగయే	మృగయావహే	**మృగయామహే**

ఛందస్సు : 1. అతిధృతి, 2. శార్దూలవిక్రీడితము, 11వ శ్లోకవ్యాఖ్యానభాగము చూడుడు.

పదాదర్శము : ఈ శ్లోకమున **'సతిసప్తమి'** చెప్పబడినది.

ఏ క్రియచే క్రియాంతరము తెలియబడునో, అట్టి క్రియాశ్రయవాచకశబ్దముపై సప్తమి వచ్చును.

ఇట ఏకాధిపే, సేవ్యే, దాతరి, పురుషోత్తమే, నారాయణే, సురే, నాథే అను సప్తమ్యన్తములకు (తిష్ఠతి (సతి) ఉండగా) ప్రథమాన్తార్థము చెప్పబడినది. దీనినే **సతిసప్తమి** అని వ్యవహరింతురు. మరిన్ని వివరములకై సప్తమ్యధికరణే చ (సూ. 2-3-36) అనుచోట వృత్తి, భాష్యము చూడగలరు.

29

అవతారిక : 'భగవంతుని స్మరణతో మన్మథవికారముండ'దని ఈ శ్లోకమున శ్రీ కులశేఖరాళ్వార్లు తెలియజేయుచున్నారు.

శ్లో॥ మదన! పరిహర స్థితిం మదీయే
మనసి ముకున్దపదారవిన్దధామ్ని ।
హరనయనకృశానునా కృశోఽసి
స్మరసి న చక్రపరాక్రమం మురారేః ॥ 29

పదవిభాగము :

మదన!, పరి-హర, స్థితిమ్, మదీయే,
మనసి, ముకుంద-పద + అరవింద-ధామ్ని ।
హర-నయన-కృశానునా, కృశః, అసి,
స్మరసి, న, చక్ర-పరాక్రమమ్, మురా + అరేః ॥

అన్వయక్రమము : (హే) మదన! ముకుంద-పద + అరవింద-ధామ్ని మదీయే మనసి స్థితం పరిహర. హర-నయన-కృశానునా కృశః అసి. మురా+అరేః చక్ర-పరాక్రమం న స్మరసి.

ప్రతిపదార్థము :

(హే) మదన! = ఓ మన్మథ!,
ముకుంద-పద+అరవింద-ధామ్ని = ముకుందునియొక్క కమలములవంటి

పాదములకు స్థానమైన,
మదీయే = నాదైన,
మనసి = మనస్సునందు,
స్థితమ్ = (నీ) ఉనికిని
పరిహర = విడిచిపెట్టుము.
హర-నయన-కృశానునా = హరునియొక్క అగ్నినేత్రముచేత,
కృశః = కృశించినవాడవు
అసి = అయితివి.
ముర + అరేః = మురారియొక్క,
చక్రపరాక్రమమ్ = సుదర్శనచక్రముయొక్క బలిమిని,
న స్మరసి = తలంపనైతివి.

తాత్పర్యము : ఓ మన్మథ! ముకుందునియొక్క కమలములవంటి పాదములకు స్థానమైన నాదైన మనస్సునందు (నీ) ఉనికిని విడిచిపెట్టుము. (**'నీవు నా మనసున చొరబడకు'** అని భావము.) హరునియొక్క అగ్నినేత్రముచేత కృశించినవాడవు అయితివి. ('నిస్తేజుడవు అయితివని భావము). మురారియొక్క సుదర్శనచక్ర బలిమిని తలంపనైతివి.

పాఠాంతరాలు : –

విభక్తులు – క్రియలు – అవ్యయాలు :

1. **ధామ్ని** – ధామ్నోః – ధామసు, నకారాన్తః, నపుంసకలిఙ్గః, 'ధామన్'శబ్దః, స.ఏ; 2. మనసి – మనసోః – మనస్సు, సకారాన్తః, నపుంసకలిఙ్గో 'మనస్'శబ్దః, స.ఏ; 3. మదీయే – (మమ ఇదమ్) **మదీయే** – మదీయయోః – మదీయేషు, అకారాన్తః, పుంలిఙ్గః, స.ఏ; 4. పరిహర – పరి+హర – హృఞ్ (హృ) హరణే, భ్వాది, ద్వికర్మకమ్, అనిట్, ఉభయ (పరస్మైపదీ), లోట్, మ.ఏ; 5. (కృశ్ ఆ నుక్) కృశానుః; **కృశానునా** – కృశానుభ్యామ్ – కృశానుభిః, ఉకారాన్తః, పుంలిఙ్గః, ...కృశానుశబ్దః, తృ.ఏ; 6. అసి – అస (అస్) భువి (ఉండుట), అకర్మకమ్, అనిట్, అదాది, పరస్మైపదీ, లట్, మ.ఏ; 7. చక్రపరాక్రమమ్ – **చక్రపరాక్రమమ్** – చక్రపరాక్రమౌ – చక్రపరాక్రమాన్, అకారాన్తః, పుంలిఙ్గః, చక్రపరాక్రమశబ్దః, ద్వి.ఏ; 8. స్మరసి – స్మృ – చిన్తాయామ్ – సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ, లట్, మ.ఏ.

క్రియాదర్శము : 1. పరిహర, 2. అసి, 3.స్మరసి

